# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

శనివారం 19-4-2025

పేజీలు: 15




ఓ హోటల్‌లో శుక్రవారం సమావేశమైన జనసేన కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, సుందరపు విజయకుమార్, పంచకర్ల రమేష్‌బాబు

## పేదలకు వైద్యం అందించాలన్నదే
# ప్రభుత్వ లక్ష్యం: మంత్రి డోలా



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు తగ్గట్టుగా వైద్యాధికారులు పనిచేయాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామారావు, లతో కలసి కేజీహెచ్ ను ఇన్ ఛార్జ్ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా ఓపి, హెల్ప్ డెస్క్ కౌంటర్లను మంత్రి పరిశీలించారు. అనంతరం క్యాజువాలిటీ, మందుల పంపిణీ విధానము, రోగులకు మందులు ఇచ్చే స్థలం, మత్తు పదార్ధాల విమోచన కేంద్రం ( మానసిక వైద్య విభాగం), ఎండోక్రైనాలజీ, గైనకాలజీ విభాగం, భావనగర్ వార్డు, రాజేంద్రప్రసాద్ వార్డు, పిల్లల వార్డులను మంత్రి తనిఖీ చేసి రోగులకు అందుతున్న వైద్య సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రి ఆవరణలో శానిటేషన్, సెక్యూరిటీ, రోగులతో పాటు సహాయంగా వచ్చే వారికి అందుతున్న అవసరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కెజి హెచ్‌లో అన్ని విభాగాలు పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో (తరువాయి 2వ పేజీలో)



# నేడే అవిశ్వాసం

- భీమాగా కూటమి.. తిప్పికొడతామన్న వైసీపీ
- వైసీపీ చేజారిన మరో కార్పొరేటర్
- 76కు పెరిగిన కూటమి బలం
- వైసీపీ ఓటింగ్‌కు రాకపోయినా కూటమికే అవకాశం
- ఓటింగ్‌కు 300 మందితో భారీ బందోబస్తు ఏర్పాట్లు
- నిఘా నేత్రాల పర్యవేక్షణలో అవిశ్వాస ప్రక్రియ

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

'గ్రేటర్' టెన్షన్‌కు నేటితో తెరపడనుంది. విశ్వాసం ఎవరి వైపు ఉందో తేలిపోనుంది. శనివారం మధ్యాహ్నానికి మేయర్ సీటు ఎవరికి దక్కుతుందో స్పష్టం కానుంది. అవిశ్వాసం నెగ్గుతామని కూటమి ధీమాగా ఉండగా.. వారి వ్యూహాలు తిప్పికొడతామని వైసీపీ బల్లగుద్ది చెబుతోంది. కౌన్సిల్‌లో ఎవరి బలమెంతో మరికొన్ని గంటల్లో తేటతెల్లం కానుంది. అవిశ్వాస ఓటింగ్ ప్రక్రియను అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ భద్రతా చర్యలు తీసుకుంటున్నారు. ఎటువంటి వివాదాలకు తావులేకుండా నిఘా నేత్రాల పర్యవేక్షణలో అవిశ్వాస తీర్మాన ఓటింగ్ నిర్వహించాలని అధికారులు నిర్ణయించారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు.

### ఎవరిది ధీమా.. ఎవరికి మేకపోతు గాంభీర్యం..

విశాఖ ప్రథమ పౌరుడి స్థానం కోసం కూటమి, వైసీపీ మధ్య పోరు తుది దశకు చేరుకుంది. మేయర్ సీటును చేజార్చుకోకూడదని వైసీపీ గట్టి ప్రయత్నాలు చేస్తుంటే.. ఇప్పటికే ప్రత్యర్థి పార్టీ కార్పొరేటర్లను తమవైపునకు తిప్పుకొని జీవీఎంసీలో బలాన్ని పెంచుకునే పనిలో ఉంది. అవిశ్వాస తీర్మాన ప్రత్యేక సమావేశానికి ఒక రోజు ముందు కూడా కూటమి తమ ఆపరేషన్ ఆకర్ష్‌కు బ్రేక్ ఇవ్వలేదు. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కుమార్తె ప్రియాంక వైసీపీ కార్పొరేటర్‌గా ఉన్నారు. ఆమె గత గురువారం ఆ పార్టీకి రాజీనామా చేసింది. ఆమె జీవీఎంసీ చీఫ్ విప్‌గా వ్యవహరిస్తున్నారు. ఒకవైపు వైసీపీ తమ 57 మంది కార్పొరేటర్లకు విప్ చేయగా.. జీవీఎంసీలో చీఫ్ విప్‌గా ఉన్న సభ్యురాలే పార్టీకి రాజీనామా చేయడం గమనార్హం. ఈమే అవిశ్వాస ఓటింగ్‌లో కూటమికి మద్దతుగా ఓటు వేసే అవకాశముంది. ప్రియాంక రాజీనామాతో వైసీపీ బలం 30కి పడిపోయింది. ఎక్స్‌అఫీషియో సభ్యులతో కలిపి కేవలం 33 మంది మాత్రమే మిగిలారు. కూటమి బలం తాజాగా 76కు చేరుకుంది. అవిశ్వాస ఓటింగ్ జరగాలంటే కౌన్సిల్‌లో 74 మంది సభ్యులు హాజరుకావాల్సి ఉంటుంది. లేనిపక్షంలో కోరం లేదన్న కారణంగా ఓటింగ్ రద్దవుతుంది. ఇదే ఆలోచనతో వైసీపీ తమ కార్పొరేటర్లను విదేశాలకు పంపించింది. పార్టీకి నమ్మకంగా ఉన్నారన్న కారణంగా కొంత మంది మాత్రమే విశాఖ ఉన్నారు. వారిలో నలుగురు తాజాగా కూటమిలో చేరిపోయి వైసీపీకి షాకిచ్చారు. ఫలితంగా కూటమి బలం మ్యాజిక్ ఫిగర్ దాటిపోయింది. అయినప్పటికీ.. కూటమి (తరువాయి 2వ పేజీలో)

# విశాఖలోని 'విప్రో'పై ఫ్రాడ్ కేసు



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** పల్సస్ గ్రూప్ (ఒమిక్స్ ఇంటర్నేషనల్ ప్రవేట్ లిమిటెడ్) ఫిర్యాదు మేరకు విప్రో కంపెనీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన విశాఖపట్నం పోలీసులు. వేల సంఖ్యలో ఉద్యోగాలు కల్పిస్తామంటూ ప్రభుత్వం తగ్గర లీజు పేరుతో సర్వే నంబర్ 39పీ, రాసపువానిపాలంలో తీసుకున్న స్థలంలో బిల్డింగ్ కట్టి ... పల్సస్ గ్రూప్‌కు లీజుకిచ్చింది విప్రో కంపెనీ. హామీ ఇచ్చిన మేరకు ఉద్యోగ కల్పన చేయకపోవడంతో... విప్రో పేరుతో భూమిని ప్రభుత్వం రిజిస్టర్ చేయలేదు. విప్రో కంపెనీకి ఎలాంటి యాజమాన్యహక్కులు లేక పోయినా... ఆ కమర్షియల్ స్పేస్‌ను పల్సస్ గ్రూప్‌నకు అద్దెకిచ్చింది. అయితే లీజ్ అగ్రిమెంట్ పల్సస్ పేరుతో రిజిస్టర్ కాకపోవడంతో... విప్రో స్పేస్‌లో అద్దెకు ఉండకుండా పల్సస్ గ్రూప్ తన సొంత బిల్డింగ్‌లో కంపెనీని ఏర్పాటు చేసి... ఉద్యోగాలను కల్పించింది. అయితే తమ స్పేస్‌లో అద్దెకు ఉండాలంటూ విప్రో కంపెనీ ఒత్తిడి చేయడాన్ని తట్టుకోలేకపోయిన పల్సస్ కంపెనీ న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. కోర్టు ఆదేశాల మేరకు ద్వారాకానగర్ పోలీస్ స్టేషన్‌లో విప్రో కంపెనీపై కేసు నమోదయ్యింది. ఐపీసీ సెక్షన్ ... 403, 405, 417, మరియు 156(3) సీఆర్పీసీ కింద కేసులు పెట్టారు. దీంతో విప్రో కంపెనీ ఆర్బిట్రేషన్‌కు వెళ్లడంతో... పల్సస్ గ్రూప్ ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. అసలు తమకే ఓనర్‌షిప్, లీగల్ టైటిల్ లేకుండా... ప్రాపర్టీని వేరేవారికి ఎలా అద్దెకిస్తారంటూ హైకోర్టు ప్రశ్నించింది. తమకే లేని హక్కులను వేరేవారికి (తరువాయి 2వ పేజీలో)

# కార్యకర్తలు సహకరించాలి: ఎంపీ భరత్




**విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** టీడీపీ సంస్థ గత ఎన్నికలలో భాగంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భరత్ మాట్లాడుతూ బూత్ స్థాయి నుండి పార్టీ ఎన్నికలు సజావుగా జరిగేందుకు కార్యకర్తలు కృషి చేయాలని చెప్పారు. ప్రతి వార్డులో కూడా ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నిక జరిగే విధంగా దోహదపడాలని చెప్పారు. మీ వార్డులలో సమావేశాలు నిర్వహించి (తరువాయి 2వ పేజీలో)

# బోర్డు తిప్పేసిన విద్యా సంస్థ



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** ఎంవీపీ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ప్రముఖ విద్యాసంస్థ విద్యార్థుల వద్ద లక్షల రూపాయలు ముందస్తు ఫీజులు తీసుకొని బోర్డు తిప్పేసింది. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంవీపీ పీఎస్ వద్ద ఆందోళనకు దిగారు. సుమారుగా 206 మందికి పైగా బాధితులు ఉన్నారని విద్యార్థులు

(తరువాయి 2వ పేజీలో)

## ఘనంగా 'గుడ్ ఫ్రైడే' వేడుకలు



**పాలకొండ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** పట్టణం లో ఆర్ సి యం చర్చిలో ఘనంగా గుడ్ ఫ్రై డే పండగ వేడుకలు ఘనంగా జరిగాయి.ఏసు క్రీస్తు ఆరాధకులకు ఈ రోజు ముఖ్యమైన రోజు. లోకానికి శాంతిదూతగా వచ్చిన ఏసుక్రీస్తుని 2 వేల ఏళ్ల క్రితం శుక్రవారం రోజున కల్వరి గిరిపై శిలువ వేశారు. ఏసుక్రీస్తను శిలువ వేసిన రోజును గుర్తు చేసుకునేందుకు ఆ..మహనీయుని త్యాగాన్ని గుర్తు చేసుకునేందుకు క్రైస్తవ సోదరులంతా ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ రోజున క్రైస్తవులు ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. చర్చిలకు వెళ్లి ఏసుక్రీస్తుని స్మరించుకుని, నిండు మనస్సుతో ఆయనకు కృతజ్ఞతలు చెబుతారు. గుడ్ ఫ్రైడే అనేది ఏదో ఒక మతానికి సంబంధించినదిగా కాకుండా.. అది మనందరి జీవితాలకూ సరైన దిశానిర్దేశం చేసుకునేందుకు అవకాశాన్ని ఇస్తుంది అన్నది నా నమ్మకం. క్రైస్తవ ఆరాధకులే కాదు అందరూ ప్రభువు అయిన ఏసుక్రీస్తు త్యాగాన్ని గుర్తు చేసుకోవాలి. మహనీయుని త్యాగానికి ప్రతినిధులుగా మనం ఉన్నాం అన్నది గుర్తు చేసుకోవాలి. ప్రేమా - దయ - కరుణ నిండిన జీవనం మనందికీ అత్యావశ్యకం అని గుర్తించాలి. తోటి మానవుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించాలి. ఈ కార్యక్రమం లో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా బిషప్ రాయిరాల విజయ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు. అలాగే ఆర్.సి.యం చర్చ్ ఫాదర్ పి సుందర్రావు చర్చి పెద్దలు పాల్గొన్నారు.

## 200 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం



**కొత్తవలస. ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** మండలంలోని రామలింగాపురం గ్రామ పరిసర ప్రాంతాల్లో నాటు సారాయి స్థావరాలపై ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జీఎస్ రాజశేఖర్ నాయుడు తన సిబ్బందితో శుక్రవారం దాడులు నిర్వహించగా గ్రామ శివారులో నాటు సారాయి తయారీకి ఉపయోగించి సుమారు రెండు వందల లీటర్ల బెల్లపు వుట ను కనుక్కొని బయటకు తీసి ద్వంసం చేసినట్లు సి ఐ రాజశేఖర్ నాయుడు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారాయి తయారీ, రవాణ, అమ్ముట లాంటివి చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇలాంటి వాటిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమమ్ లో సబ్ ఇన్ స్పెక్టర్ వి.ఎన్. రాజు , మరియు సిబ్బంది బి. ఆదినారాయణ, హరికిరణ్ లు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు బొబ్బిలిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమం

**బొబ్బిలి ఏప్రిల్ 18: మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) శనివారం నాడు పలు కార్యక్రమాలలో పాల్గొంటారని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉ. 09:30 గం లకు, బొబ్బిలి పట్టణంలో రాణీ మల్లమ్మదేవి పార్కు యందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారు.అలాగే ఉ.10:00 గం లకు, పాత కోటలో ఉన్న ఏపీ బాలికోన్నత పాఠశాల (గర్ల్స్ హై స్కూల్)లో అంగన్వాడీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సామూహిక శ్రీమంతం కార్యక్రమం,ఉ10:30 గం లకు, సింహాలతోటలో ఉన్న ఐఏపీ రెసిడెన్షియల్ స్కూల్ ని సందర్శించనున్నారని చెప్పారు.

(మొదటి పేజీ తరువాయి)

## నేడే అవిశ్వాసం

ఎత్తులను చిత్తు చేస్తామని వైసీపీ గట్టిగా చెబుతోంది. మరికొన్ని గంటల్లోనే ఎవరిది ధీమా, ఎవరిది మేకపోతు గాంభీర్యమన్న విషయం తేలిపోనుంది. మేయర్‌పై అవిశ్వాసంతో సాధారణ ఎన్నికలకు మించిన టెన్షన్ నెలకొంది. ఈ అవిశ్వాస ఓటింగ్‌ను వైసీపీ బహిష్కరిస్తున్నట్లు ఇప్పటికే తేల్చి చెప్పింది. వారు శనివారం ఉదయం 11 గంటలకు జీవీఎంసీ కౌన్సిల్ సమావేశ మందిరంలో జరిగే ప్రత్యేక సమావేశానికి హాజరయ్యే అవకాశం లేదు. అయితే వైసీపీ నుంచి కూటమిలోకి వెళ్లిన కార్పొరేటర్లలో కొందరిని సమావేశానికి వెళ్లకుండా చేయాలని వైసీపీ పెద్దలు భావిస్తున్నారు. తద్వారా కోరం లేక ఓటింగ్ నిలిచిపోతుందన్న ఆలోచనలో ఉన్నారు. ఇందుకు తగ్గట్టుగానే కూటమి ముందస్తు జాగ్రత్తలతో ఓటింగ్‌కు సిద్ధమవుతోంది. మలేషియాలో ఉన్న కార్పొరేటర్లను కూటమి నేతలు శుక్రవారం సాయంత్రం విశాఖకు తీసుకువచ్చారు. ఇక్కడ ఒక రిసార్టులో వారికి బస ఏర్పాటు చేశారు. శనివారం ఉదయం అక్కడి నుంచి నేరుగా ప్రత్యేక బస్సుల్లో జీవీఎంసీకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ మధ్యలో వారు వైసీపీతో టచ్‌లోకి వెళ్లకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం కూటమి పార్టీలకు చెందిన 76 మందితో ఒకేసారి సమావేశానికి హాజరుకావాలని భావిస్తున్నారు. అనుకున్న ప్లాన్ ప్రకారం వీరు అవిశ్వాస తీర్మానానికి వెళితే కూటమికే మేయర్ సీటు దక్కుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఈలోగా వైసీపీ నేతలు వారిని అడ్డుకునే అవకాశాలు ఉంటాయని కూటమి నేతలు భావిస్తున్నారు. ఇందుకోసం కూటమి కార్పొరేటర్లకు ప్రత్యేక భద్రత, ఎస్కార్ట్‌ల ద్వారా జీవీఎంసీకి తరలించనున్నారు. అలాగే జీవీఎంసీ వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 300 మంది పోలీసులు భారీ బందోబస్తు కల్పిస్తున్నారు. కేవలం కార్పొరేటర్లను మాత్రమే వారి గుర్తింపు కార్డులను పరిశీలించి కౌన్సిల్ హాల్‌కు పంపించనున్నారు. అలాగే ఓటింగ్ ప్రక్రియపై అనుమానాలకు తావులేకుండా హాల్‌లో సీసీ కెమెరాలతో పాటు వీడియో తీయనున్నారు. శనివారం మధ్యాహ్నానికి అవిశ్వాసంలో నెగ్గేదెవరో తేలిపోనుంది.

## ప్రభుత్వ లక్ష్యం: మంత్రి డోలా

అందుతున్న వైద్యం, ఇతర సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్న అనంతరం వైద్యులు, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డులో ఎలక్ట్రికల్ మరియు ఫైర్ సేఫ్టీ చాలా ముఖ్యమన్నారు. ఎమర్జెన్సీ మందులు మరియు ఇంజక్షన్స్ ఎల్లవేళలా రోగులకు అందుబాటులో ఉంచుకోవాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ప్రతి వార్డులో డ్యూటీ డాక్టర్ల పేరుతోపాటు డ్యూటీ రోష్టర్ ఉంచాలన్నారు. వార్డులలో శానిటేషన్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, శానిటేషన్ మరియు సెక్యూరిటీ మరింత సమర్ధవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డులలో రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా గాలి వెలుతురు సక్రమంగా ఉండేలా చూడాలని మంత్రి తెలిపారు. ఓపి దగ్గర మహిళలకు ఫీడింగ్ రూమ్, చిల్డ్రన్స్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కేజీహెచ్ సూపరిండెండెంట్ ను ఆదేశించారు. ఆసుపత్రిలో బర్త్ సర్టిఫికెట్ మంజూరు తో పాటు శిశు ఆధార్ నమోదు వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. విశాఖ జిల్లాతో పాటు చుట్టుపక్కల జిల్లాల నుండి వైద్యం కోసం నిరుపేదలు, ఆర్థిక స్తోమత లేని వారు వస్తారని, అటువంటి వారి నుంచి ఎవరైనా సిబ్బంది నగదు ఆశించినట్లయితే అటువంటి వారిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలన్నారు. పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ఆ లక్ష్యానికి అనుగుణంగా వైద్యులు, సిబ్బంది పనిచేయాలని తెలిపారు. ఆస్పత్రికి వచ్చే రోగులతో సిబ్బంది ఆప్యాయంగా, మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఇన్చార్జి మంత్రి తెలిపారు. ఆస్పత్రిలో శిశు మార్పిడిలు జరగకూడదని, అటువంటి సంఘటనలు జరిగితే అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆస్పత్రి అంతా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆసుపత్రిలో అవసరమైన అదనపు భవనాలు నిర్మిస్తామని, అదేవిధంగా సిబ్బందిని నియమిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఆసుపత్రి సిబ్బంది, వైద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించామని, ఆ సమావేశంలో వైద్యాధికారులు తెలియజేసిన అవసరాలను గుర్తించి వాటిని తీరుస్తున్నామని మంత్రికి వివరించారు. అదేవిధంగా ఓపి టోకెన్ సిస్టం మరియు రోగులకు సంబంధించిన టెస్ట్ రిపోర్టులు ఓపి డాక్టర్ దగ్గరకు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటామని, వార్డులలో గాలి వెలుతురు ఉండే విధంగా చర్యలు చేపడతామని మంత్రికి వివరించారు. ఆసుపత్రి యూనిట్ హెచ్‌ఓడీలు తమ యూనిట్ ని పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు. స్థానిక శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ కేజీహెచ్ లో వైద్యం కొరకు చుట్టుపక్కల జిల్లాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తున్నారని, అంతటి ప్రాముఖ్యత కలిగిన కేజీహెచ్ లో శానిటేషన్ నిర్వహణ పట్ల యూనిట్ హెచ్‌ఓడీలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఎటువంటి రోగం కైనా కేజీహెచ్ లో వైద్యం దొరుకుతుందనే ఆశతో రోగులలో వస్తారని, రోగులు రెండు చేతులు జోడించి సంతోషంతో నమస్కరించే విధంగా వైద్యులు వైద్యం చేయాలని కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, కెజీహెచ్ సూపరిండెండెంట్ కె.శివానంద, ఏఎంసీ ప్రిన్సిపాల్ సంధ్యాదేవి, మాజీ ఎమ్మెల్సీ దువారపు రామారావు, కేజీహెచ్ అన్ని విభాగాల హెచ్‌ఓడీలు, అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## విశాఖలోని విప్రో కంపెనీపై ఫ్రాడ్ కేసు

కల్పించడం సాధ్యమేనా విప్రోను అంటూ నిలదీసింది. అంతేకాదు విప్రో కంపెనీ లీజ్ అగ్రిమెంట్ సమయంలో చాలా అంశాలను దాచిపెట్టిందంటూ విప్రోకు వ్యతిరేకంగా తీర్పువచ్చింది. ఈ కేసు సీరియస్ కార్పొరేట్ ఫ్రాడ్ కిందకు వస్తుందంటున్నారు న్యాయ నిపుణులు. కొన్నాళ్లు అద్దెకున్న పల్సస్ గ్రూప్‌కే కాదు... కారు చౌకగా స్థలం ఇచ్చినా కనీసం ఉద్యోగాలు కల్పించకుండా ప్రభుత్వానికి కూడా మోసం చేసింది విశాఖలోని విప్రో కంపెనీ. పైగా విప్రో కంపెనీ... లీజుకిచ్చిందే లక్ష చదరపు అడుగులుకాగా... రెండు లక్షల అడుగులకు అద్దె వసూలు చేసింది. ఇలా ప్రతి నెలా రూ.50 లక్షల అద్దెను నాలుగేళ్లపాటు ( 2019-2023) వసూలు చేశారు. పైగా తమ స్థలంలోనే అద్దెకు ఉండాలని... ఒకవేళ అలా ఉండకపోయినా అద్దె చెల్లించాల్సిందేనంటూ బెదిరింపులకు దిగిందని సమాచారం. అసలు ప్రభుత్వ స్థలాన్ని ఒక ప్రైవేటు కంపెనీ... మరో ప్రైవేటు కంపెనీకి అద్దెకు ఇవ్వవచ్చా అనేదే ఇక్కడ ప్రశ్న. అందుకే దీన్ని సీరియస్ ఫ్రాడ్‌గా పరిగణించాలి. ఈ విషయంపై మళ్ళీ హైకోర్ట్ సోమవారం విచారణ చేపట్టనుంది.

## కార్యకర్తలు సహకరించాలి: ఎంపీ భరత్

అందరి అభిప్రాయం మేరకు కమిటీని ఎన్నుకోవాలని సూచించారు. మీ వార్డు కమిటీ ఎన్నిక ఏకాభిప్రాయంతో సాధ్యం కాకపోతే జిల్లా అధ్యక్షులు బాబ్జి దృష్టికి తీసుకురావాలని అన్నారు. శాసనమండలి మాజీ సభ్యులు దువ్వారపు రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసరావు, ఉత్తర నియోజకవర్గం నాయకులు భరత్ కార్పొరేటర్ హనోక్, మాజీ కార్పొరేటర్ పైలా ముత్యాల నాయుడు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

## బోర్డు తిప్పేసిన విద్యా సంస్థ

తల్లిదండ్రులు తెలిపారు. ముందస్తు లక్షల రూపాయల ఫీజులు తమ పిల్ల వద్ద తీసుకొని ఈరోజు పిల్లలు బంగారు భవిష్యత్తుతో యాజమాన్యం చెలగాటమాడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు.

## గంటాను కలిసిన సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్



**విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:**భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును ప్రముఖ సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్ శుక్రవారం ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పోర్టు స్టేడియంలో శనివారం రాత్రి జరగనున్న సంగీత విభావరి కోసం దేవీశ్రీ ప్రసాద్ విశాఖ వచ్చారు. సినీ సంగీత కార్యక్రమాలను నగర ప్రజలు ఎప్పుడూ ఆదరిస్తారని, ఈ విభావరి కూడా విజయవంతం కావాలని గంటా ఆకాంక్షించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డుకు అందుకున్న దేవీశ్రీ భవిష్యత్ లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. తాను చేపడుతున్న కొత్త ప్రాజెక్టుల గురించి దేవీశ్రీ ప్రసాద్ ముచ్చటించారు.




## సి ఎస్ ఆర్ నిధులతో కాలవలు చెరువులు అభివృద్ధి - ఎమ్మెల్యే సుందరపు



మునగపాక ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ మండలంలో చిన్నోడు పాలెం, మడక పాలెం గ్రామాలలో ఏషియన్ పెయింట్స్ వారి సి ఎస్ ఆర్ నిధులతో చెక్ డ్యాములో,కాలువలు, చెరువులు అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు, మడకపాలెం 20 లక్షలు, చిన్నోడు పాలెం 15 లక్షలు రూపాయలతో గ్రామాల అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు, ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు దొడ్డి శ్రీనివాసరావు, టెక్కలి పరుశురాం, మల్ల కాళేశ్వరరావు, కాళ్ళ చంద్రమోహన్, జెకె బ్రదర్స్,ఎల్లపు సంతోష్, మొల్లేటి ఆనంద్, వీర మహిళా సరోజినీ, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి సంతల్లో సామాజిక మరుగుదొడ్లు, మంచినీరు కనీస సౌకర్యాలు కల్పించాలి...



దుంబ్రిగుడ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:-

ప్రతి సంతల్లో సామాజిక మరుగుదొడ్లు, మంచినీరు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాచిపెంట శాంతకుమారి ఆదేశాల మేరకు అరకు నియోజకవర్గం దుంబ్రిగుడ మండలం అరకు వారపు సంతలో కాంగ్రెస్ పార్టీ బృందం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకు వారపు సంతలో వర్షం పడితే బురదమయంగా మారుతుందని, వర్షపు నీరు నిల్వ ఉండటం వలన చెత్త చెదారాలు, వ్యర్థ పదార్థాలు పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుందని చెప్పారు. తక్షణమే సిసి రోడ్డు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వారపు సంత వద్ద వేలాదిమంది గిరిజనులు, మైదాన ప్రాంత వ్యాపారవేత్తలు సంతకు వచ్చి క్రయ విక్రయాలు చేస్తూ రాకపోకలు జరుగుతున్నాయి అన్నారు. సంతలో కనీస సౌకర్యాలు సంత షెడ్లు, సామాజిక మరుగుదొడ్లు, మంచినీటి కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గిరిజన ప్రాంతంలో ఉన్న ప్రతి సంతల్లో గిరిజనులు పండించిన పంట కూరగాయలు పాడవకుండా నిలువ ఉంచడానికి కోల్డ్ స్టోరేజ్ సంత సెట్లు సామాజిక మరుగుదొడ్లు మంచినీరు సౌకర్యం కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. గిరిజనులు పండించిన వాణిజ్య పంటలు అటవీ ఉత్పత్తులు పసుపు, తిప్పలు, అల్లము, కొండచిపురులు, కాఫీ మిర్యాలు, అడ్డాకులు ప్రభుత్వ ఆధీనంలో ఉన్న జిసిసి సంస్థ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి వారపు సంతల్లో వార వారాలకి పర్యటించి అక్రమ మోసాలను అరికడుతూ గిరిజనులకు తగిన గిట్టుబాటు ధర కల్పించాలని 1/70 అమలు జరగాలంటే గిరిజన ప్రాంతంలో తూనీక కొలత శాఖ వారు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మైదాన ప్రాంతం నుండి వ్యాపారస్తులకు అనుమతులు ఇవ్వకుండా ఆపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హేమంత్ చరపాకకు గౌరవ డాక్టరేట్.

అనకాపల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: జిల్లాలోని తాళ్లపాలెం గ్రామానికి చెందిన ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ అనకాపల్లి జిల్లా చైర్మన్, ఫార్మసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రైసింగ్ హాండ్స్ ఫర్ హెూప్ స్వచ్ఛంద సంస్థ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు హేమంత్ చరపాకకి ఏషియా ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ (యూఎన్ఏ) గౌరవ డాక్టరేట్ ను ప్రధానం చేసింది. గురువారం హైదరాబాద్ లో శ్రీపొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో ఏషియా ఇంటర్నేషనల్ స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఆకుల రమేష్, డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి చేతుల మీదగా హెల్త్ కేర్ సర్వీసెస్ ఇన్ ఫార్మసీలో గౌరవ డాక్టరేట్ ను అందుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమంత్ చరపాక మాట్లాడుతూ నా సేవలను గుర్తించి నాకు డాక్టరేట్ ప్రధానం చేసిన ఏషియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గౌరవ డాక్టరేట్ ద్వారా తనకి మరింత బాధ్యత పెరిగిందని, తనకి ఈ కార్యక్రమాల్లో అన్ని వేళల సహకారం అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపు కుంటున్నానని, రాబోయే రోజుల్లో మరెన్నో కార్యక్రమాలు ఫార్మసీ రంగంలో చేపడతానని తెలియజేశారు. ఈ సందర్భంగా ది నేషనల్ కన్స్యూమర్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ సాయి రమేష్, ఫార్మసీ సంక్షేమ సంఘం చైర్మన్ మద్దెల సురేష్ బాబు, ఇండియన్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లమల్లి ఆదిరెడ్డి, ఫార్మసీ సంక్షేమ సంఘం నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు అభినందనలు తెలియజేశారు.ఖ

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ

# గొలుగొండ మండల 14.వ మహాసభ



గొలుగొండ ఏప్రిల్ 18 మేజర్ న్యూస్

గొలుగొండ మండలంలోచీడిగుమ్మల గ్రామం పంచాయితీలోసిపిఐ సీనియర్ నాయకులు సుర్ల శ్రీరామమూర్తి పతాకవిష్కరణ చేసిన అనంతరం సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి విప్లవీరుడు అల్లూరి సీతారామరాజు కి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించి మహాసభను ఘనంగా నిర్వహించడం జరిగిందిభారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వ సహా అందరూ 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి దండ వేసి భారత రాజ్యాంగం పరిరక్షించాలి అని అంటున్నారు కాని నిజానికి రాజ్యాంగాన్ని ఎవరు కాపాడు తున్నారు..... మరోపక్క మతోన్మాద దాడులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని, అంబానీ కంపెనీలకు బ్రాండ్ అంబాసిడర్ గా చేసుకోవడానికి బిజెపి ప్రభుత్వం ఎప్పటికప్పుడు సహకారం చేస్తూ దేశ రాష్ట్ర సంపాదన దోచిపెడుతున్నారని విమర్శించారుమనం చెల్లించిన పన్నులు వాటా రూపంగా ప్రభుత్వాలు వసూలు చేసుకుంటూ ప్రతి నెల పింఛను ఇతరత్రా పథకాలు ద్వారా మనకు ఇవ్వడం జరుగుతుంది అంతేకానీ నరేంద్ర మోడీ, జగన్ ,చంద్రబాబు జోబిలోంచి మనకు ఇవ్వట్లేదు...గత ప్రభుత్వం ప్రస్తుత ప్రభుత్వం ప్రజల పన్నుల , రాష్ట్ర సంపద అప్పులతో తాకట్టుపెట్టి అధిక రేట్లు పెంచుకుంటూ ప్రజలపై మరింత భారం పెడుతున్నారరాష్ట్రంలో రాజకీయ వేదికగా ఒకరి మీద ఒకరు కేసులు పెట్టుకుంటూ మధ్యలో ప్రజలను ఇబ్బంది పెడుతున్నారని అన్నారనూతన సిపిఐ మండల సమితి 23 సభ్యులు కార్యవర్గం 8 సభ్యులతో మండల ప్రధాన కార్యదర్శి గుడాల రాధాకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, సహాయ కార్యదర్శులు మాకిరెడ్డి రామునాయుడు, రాజాన దొరబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు జి గురుబాబు , సీనియర్ నాయకులు మేకా సత్యనారాయణ, శివలంక కొండలరావు, మేకా భాస్కరరావు, కిల్లాడ అప్పలనాయుడు, మర్రి అప్పలనాయుడు, కార్యవర్గ సమితి సభ్యులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయండి -సిపిఎం. కామ్రేడ్ సాపిరెడ్డి నారాయణమూర్తి



గొలుగొండ ఏప్రిల్ 18 మేజర్ న్యూ గొలుగుండ మండలంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కా. సాపిరెడ్డి నారాయణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో మా ఇంటికి స్మార్ట్ మీటర్లు బిగించ వద్దు, విద్యుత్ చార్జీలను తగ్గించాలని స్టికర్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదాని స్మార్ట్ మీటర్లను బిగించడం వలన రైతులకు,ఎసీ,ఎస్టీలకు,కుటీర పరిశ్రమలకు ఇచ్చే రాయితీ ఉండదు. ఈ రీచార్జుబుల్ మీటర్లవలన పోన్లు,డిస్‌లు లాగే మీటర్లు రిచార్జ్ చేయాల్సి వస్తాది. ఇప్పటికే గత కాలంలో వాడిన కరెంట్‌కి సర్దుబాటు చార్జీల పేరుతో వేల కోట్లు ప్రజలుండి వసూలు చేస్తున్నారు. ఒక మీటరకి 15 వేలు కరీదు వినియోగ దారులుండి 93 నెలలో వసూలు చేస్తారు.ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లును బద్దలు కొట్టండి అని పిలుపునిచ్చిన టిడిపి నేడు ఈ మీటర్లను బిగించడాని సిపిఎం వ్యేతిరేకిస్తుంది. కావున ప్రజలు ఈ స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని వ్యేతిరేకించాలని సిపిఎం కోరుతుంది. ఈ కార్యక్రమం లో శివ,లక్ష్మణ్,జోగిరాజు,బెన్నేష్,బూషణం పాల్గొన్నారు.

## శృంగవరం శివారు కొత్త భూమి గ్రామంలో నాటు సారా పులుసు ధ్వంసం.

### ... చోడవరం ఎక్సైజ్ ఎస్సై: శేఖరం.

కే కోటపాడు,ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్)

అనకాపల్లి జిల్లా, కే కోటపాడు మండలం శృంగవరం శివారు కొత్త భూమి గ్రామంలో శుక్రవారం ఉదయం నాటు సారా పులుసు డ్రమ్ములను సిబ్బందితో కలిసి ధ్వంసం చేశామని చోడవరం ఎక్సైజ్ ఎస్సై ఎం. శేఖరం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమకు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడి సమయంలో 1200 లీటర్లు ఎఫ్ జె వాష్, అలాగే 10 లీటర్లు ఐ.డి మద్యం పట్టుకున్నట్లు తెలిపారు. వాటిని అక్కడికక్కడే ధ్వంసం చేశామని, ఈ సంఘటన స్థలంలో అక్కడ ఉన్న ఆస్తి యజమానుల గురించి వీఆర్వో సహకారంతో విచారణ నిర్వహించామన్నారు. త్వరలోనే నిందితులను గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎస్సై శేఖరం తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిబ్బంది పి. రాంబాబు ఎం. అప్పలనాయుడు, కే. రాము నాయుడు పాల్గొన్నారు.



## వాహనాలు తనిఖీల్లో అక్రమ మద్యం పట్టివేత



మునగపాక ఏప్రిల్ 19 మేజర్ న్యూస్ జిల్లా ఎస్పీ తుహన్ సినః ఆదేశాల మేరకు గురువారం రాత్రి మునగపాక జంక్షన్లో ఎస్సై పి ప్రసాదరావు సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన సుమారు 105 టిన్ బీర్లు పట్టుకున్నారు, ఈ అక్రమమద్యానికి కారణమైన కారుని, సిజ్ చేసామన్నారు కాకినాడ చెందిన వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్ పంపించమన్నారు, ఈ కార్యక్రమంలో ఎస్సై పి ప్రసాదరావు, రమణ,మూర్తి, వెంకట్రావు, శివ తదితరులు పాల్గొన్నారు

## వంటింటి కూరగాయలతో కుటుంబ అవసరాలు తీరుతాయి



**బాడంగి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** ప్రకృతి వ్యవసాయంలో భాగంగా సేంద్రీయ ఎరువులతోవంటింటి కూరగాయలు పండించడం ద్వారా కుటుంబ అవసరాలు తీరుతాయని ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంట ఉత్పత్తులు ఎంతో రుచికరంగా ఉంటాయి ఆరోగ్యంగానికి ఎంతో మేలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్ వన్ వై ఈశ్వరరావు మల్లంపేట గ్రామ సర్పంచ్ వంగపండు పద్మావతి అన్నారు శుక్రవారం వారి ఆధ్వర్యంలో మల్లంపేట గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై గ్రామ సభను నిర్వహించి రైతులకు ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ నవధాన్యాలు సాగు నేలతల్లి బాగు అని ప్రతి మహిళ ఇంటిదగ్గర కిచెన్ గార్డెన్ లో కాయగూరలను సాగు చేయాలని కోరారు గత సంవత్సరం బాగా దగ్గర ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు వంగపండు పద్మావతి మరియు అదే గ్రామానికి చెందినవంగపండు అప్పలనాయుడు కు రైతులంతా కలిసిసన్మానం చేసారు ఈ కార్యక్రమంలో వారితో పాటు ఐ సి ఆర్ పి ఎస్ ఇందిరా ఎస్ గోపయ్య ఎస్ ఎస్ జి మహిళలు ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మే 20న సమ్మె దేశ వ్యాప్త సమ్మె



**బొబ్బిలి ఏప్రిల్ 18: మేజర్ న్యూస్:** బొబ్బిలి మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశంలో మే 20 న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నిర్ణయించడం జరిగింది. ఈ జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. శంకర్రావు మాట్లాడుతూ కనీస వేతనాలు చట్టం రద్దు చేస్తున్నారు. యాజమాన్యాలు, ప్రభుత్వాలు ఏ సమయంలోనైనా కార్మికులును తొలగించే ఈ లేబర్ కోడ్స్ లో పొందుపరిచారు. కార్మికులకు భద్రతగా ఉన్న ఈఎస్ఐ పిఎఫ్ లాంటి సౌకర్యాలు రద్దు అవుతాయి. బోనస్సు, సెలవులు రద్దవుతాయి కార్మికులను కట్టు బానిసలుగా మార్చే బిజెపి ప్రభుత్వం తెచ్చిన ఈ దుర్మార్గమైన లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా జరుగుతున్న భారత కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి విజ్ఞప్తి చేశారు. శ్రమజీవులందరూ తమ హక్కుల కోసం వీరోచిత పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

## ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు



**దత్తిరాజేరు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** మండలంలో పెదమానాపురం గ్రామంలో ఆర్ సి ఎం చర్చిలో గుడ్ ఫ్రైడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యేసుక్రీస్తు వేషధారణలో పురవీధులలో సిలువను ఊరేగించారు. చుట్టుప్రక్కల గ్రామాల నుండి అనేకమంది క్రీస్తు సోదరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఏసుక్రీస్తు మరణము సమస్త మానవాళికి పాప పరిహారార్థమని చర్చి ఫాదర్ సాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అనేకమంది ఏసుక్రీస్తు విశ్వాసులు, గజపతినగరం సెల్వటోరియన్ ఆర్.సి.యం స్కూల్ సిస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దాడితల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు



**బొబ్బిలి ఏప్రిల్ 18: మేజర్ న్యూస్:** వచ్చే నెల జరగనున్న అమ్మవారి పండుగ సందర్భం గా అమ్మవారికి ప్రత్యేక పూజ , లక్ష కుంకుమార్చన, విశేష అర్చనలు అర్చకులు పిండిప్రోలు మణికుమార్ శర్మ గారు వారి శిష్య బృందం ఆద్వర్యంలో శుక్రవారం జరిగాయి. అన్ని గ్రామాల నుండి భక్తులు అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా అర్చ కులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ మాట్లాడుతూ దేశంలో అందరూ ఆరోగ్యంగా ఉండాలని, పంటలు బాగా పండాలని, ఎటువండి వ్యాధులు రాకుండా ఉండాలని ప్రత్యేక సంకల్పం తో పూజ చెయ్యడం జరిగింది. పూజ చేసిన కుంకుమ , గాజులు అమ్మవారి పండగ రోజు అందరికీ ఇవ్వడం జరుగుతుంది అని అర్చకులు పిండిప్రోలు మణి కుమార్ శర్మ తెలియజేశారు.

## డిగ్రీ ప్రవేశాల మేజర్ విషయంలో స్పష్టత ఇవ్వాలి: ఏబీవీపి



**చీపురుపల్లి ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల ప్రవేశాల విషయంలో ప్రభుత్వ నిర్ణయాలను వేగంగా తీసుకోవాలని, మేజర్ అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అఖిల భారత విద్యార్థి పరిషత్ జిల్లా కన్వీనర్ ముప్పిడి సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. డిగ్రీ స్థాయిలో ఒక మేజరా రెండు మేజర్లను ఉంచాలన్న అంశంపై ప్రభుత్వము ఒక కమిటీని వేసి, ఆ కమిటీ సమావేశం నిర్వహించి పది రోజులు కావస్తున్నా, ఇప్పటికీ ఎటువంటి నిర్ణయాన్ని ప్రకటించక పోవటడాన్ని ఏబీవీపీ నిరసిస్తుందని ఆయన అన్నారు. మేజర్ల విధి విధానాలపై కమిటీ యొక్క నివేదికని వెంటనే బహిరంగ పరచాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుందన్నారు. అధికారులు సమన్వయ లోపం వల్ల ఇన్ని రోజులుగా కమిటీ నివేదిక రాలేదన్నది విద్యార్థి లోకం భావిస్తుందని ఆరోపించారు.




## ఆవుల మృతిని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవడం తగదు: ఎమ్మెల్యే కోళ్ల



**లక్కవరపుకోట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** తిరుమలలో ఆవుల మృతిని రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని ప్రయత్నించిన నీచపు పార్టీ వైసీపీ అని శృంగవరపుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం లక్కవరపుకోటలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ..వైసీపీ రోజు రోజుకి సమాజంలో కరోనా వైరస్ మాదిరిగా మారిపోయిందని, ప్రతి రోజు ఏదో అసత్య ప్రచారాలు చేసి ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నదని కోళ్ల లలిత కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి హయాంలో ఈవో జవహర్ రెడ్డి, అదనపు ఈవో ధర్మారెడ్డి మధ్య జరిగిన ఆధిపత్య పోరుతో గోశాల నిర్వహణను గాలికొదిలేశారని ఎమ్మెల్యే విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్ఠకు భంగం కలిగించాలని ప్రయత్నించిన వారెవరైనా, దేవదేవుడి ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారాలు మానాలని లేదంటే ప్రజలు చెప్పులతో కొడతారని హెచ్చరించారు అధికారం లో వున్నప్పుడు ఏమి చేయక పోవడం వలన జరుగుతున్నా అనర్ధాలను టీడీపీ పార్టీ కి ఆపాదించి వారు చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవాలని వైసీపీ నేతలు ఇలాంటి దిగజారుడు ప్రచారలకు తెగపడటం దుర్మార్గంగా ఆమె పేర్కొన్నారు

## బాడంగి మండలంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు




**బాడంగి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** మండలంలోని బాడంగి కోడూరు,మల్లంపేట, వాడాడ, తదితర గ్రామాల్లో గుడ్ ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. గ్రామంలోని క్రీస్తుజ్యోతి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన బాడంగి మెయిన్ రోడ్డు మీదుగా ఈ కార్యక్రమంలో మల్లంపేట గ్రామ పంచాయతీ పురవీధుల్లో క్రీస్తు శ్రమలను ప్రతిబింబిస్తూ, భక్తి శ్రద్ధలతో క్రైస్తవ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మల్లంపేట గ్రామంలో ఏసు క్రీస్తు రూపంలో యందవ అబ్రహం సోధరడు ప్రదర్శన ఇస్తే, గ్రామ ఉపదేశకులు యజ్జల రాజశేఖర్ , గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు. ఈ సందర్భంగా ఉపదేశకులు మాట్లాడుతూ, "మానవాళి పట్ల ప్రేమ, నిస్సహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం ం ఇవన్నీ జీసస్ జీవితం మనకు ఇచ్చిన గొప్ప సందేశాలు. గుడ్ ఫ్రైడే అనేది ఆయన మహోత్యాగానికి గుర్తుగా మనం జరుపుకోవాల్సిన పవిత్రదినం" అని పేర్కొన్నారు.

## నేటి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్రను జయప్రదం చేయాలి



**బాడంగి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర 2047 ను రాష్ట్రంలో అమలు చేసిందని దాని లో బాగంగా మండలంలోని 25 పంచాయతీల్లోన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర నిర్వహించటం జరుగుతుంది దానిని అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి జయప్రదం చేయాలని ఎంపీడీవో ఎస్ రామకృష్ణ అన్నారు శుక్రవారం ఆయన గ్రామ పంచాయితీ కార్యదర్శులు సచివాలయ ఉద్యోగులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు ,స్వయం సహాయక బృంద సభ్యులు,ఉపాధిహామీ వేతన దారులు,అలాగే క్షేత్ర స్థాయి అధికారులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ కార్యక్రమంలో ప్రతిజ్ఞ మరియు మానవహారం నిర్వహించి దీని పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఆయన అన్నారు మండలంలో వేస్ట్ పాయింట్స్ఏర్పాటు చేయటం జరుగుతుందని తెలిపారు, ఈ సెంటర్ నీ ఎస్ హెచ్ జి సభ్యులు ద్వారా నిర్వహించటం జరుగుతుందని చెప్పారు రెడ్యూస్, రియూజ్ , రీసైకిల్ పై అవగాహన కల్పించి వారి దైనందిన జీవితంలో ఈ విధానాన్ని అనుసరించే విధంగా చూడాలని కోరారు.




# ఆదాయానికి అదనపుదారిది..!

**- ట్రావెల్స్ బస్సులలో అక్రమ రవాణా.**
**- పరిమితికి మించి అనుమతి లేని లాగేజ్..**
**- ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న వైనం.**

నరసన్నపేట ఏప్రిల్ 18 మేజర్ న్యూస్: నరసన్నపేట పట్టణం మీదుగా సుమారు 30 వరకు ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ప్రతిరోజు విజయవాడ గుంటూరు హైదరాబాద్ మొదలగు నగరాలకు రాకపోకలు సాగిస్తున్నాయి. ఈ ట్రావెల్స్ నిర్వాహకులు స్టేజ్ క్యారియర్ పర్మిట్లు తీసుకుని విశాఖపట్నం రాజమండ్రి అనకాపల్లి శ్రీకాకుళం మొదలగు ప్రాంతాలకు టికెట్ సర్వీస్ కూడా నిర్వహిస్తున్నారు. ఆర్టీసీ కంటే అధికంగా చార్జీలు వసూలు చేస్తూ ప్రజల నుండి దోపిడీ చేస్తున్నట్లు సమాచారం. కొన్ని ట్రావెల్ బస్సులలో అనుమతి లేని సరుకు రవాణా జోరుగా కొనసాగుతుంది. పరిమితికి మించి బస్సు టాప్ మీద వివిధ రకాల వస్తువులు తరలిస్తున్నారు. వీటికి ఎటువంటి అనుమతులు లేకపోవడంతో ప్రభుత్వానికి పన్నుల రూపంలో లక్షలాది రూపాయలు నష్టం కలుగుతుంది. ఒకే నెంబర్ పర్మిట్ తో రెండు మూడు సర్వీస్ల నిర్వహిస్తున్న ఘటనలు కాన వస్తున్నాయి. నరసన్నపేట మీదుగా పలాస పాతపట్నం నుండి వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులలో అనుమతి లేని వస్తువులు అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్టు సమాచారం. బంగారం,గంజాయి, ఎలక్ట్రికల్ వస్తువులు, ఆటోమొబైల్స్ ప్లే వుడ్, నగదు వివిధ రూపాలలో ఈ ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా విజయవాడ హైదరాబాద్ వంటి నగరాలకు తరలిస్తున్నారనే సంఘటనలు వివిధ రకాల ఘటన ద్వారా వెల్లడయింది. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ సాగుతున్న అక్రమ రవాణాపై అధికారుల దాడులు కరువు అవ్వడం వల్ల వీళ్ళ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రయాణికుల మాటున సరుకు రవాణా నిబంధనలు మీరి ప్రతిరోజు బహిరంగంగా కొనసాగుతూ ఉన్న భారీగా ప్రభుత్వాదాయానికి గండిపడుతున్న, రవాణాకు అర్హత లేని గంజాయి వంటి మాదకద్రవ్యాలు అక్రమముగా తరలిపోతూ ఉన్నప్పటికీ అధికారులు తనిఖీలు నిర్వహించచడం లేదనే అభిప్రాయం ప్రజల్లో కలుగుతుంది. నరసన్నపేట పట్టణంలో గత



కొద్దిరోజులుగా జరిగిన సంఘటనలే వీటికి నిదర్శనం..

:: అక్రమ రవాణాకు ఆనవాళ్లు...

గత ఫిబ్రవరి నెలలో ఒరిస్సా నుండి నరసన్నపేట పట్టణం మీదుగా ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు తరలిస్తున్న గంజాయిని టాస్క్ ఫోర్స్ సిబ్బంది పట్టుకుని ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న సంఘటన దీనిపై పోలీస్ కేసు నమోదు కూడా జరిగింది.

– కొద్ది రోజుల కిందట తూర్పుగోదావరి జిల్లా వీరవల్లి టోల్ ప్లాజా వద్ద నరసన్నపేట నుండి బంగారు కొనుగోలుకు తరలిస్తున్న సుమారు ఐదు కోట్ల రూపాయలు ఒక ప్రైవేట్ ట్రావెల్ బస్సులో దొరకడం. అదే రోజు విజయవాడ నుంచి నరసన్నపేట వస్తున్న బస్సులో అక్రమంగా తరలిస్తున్న బంగారాన్ని పశ్చిమగోదావరి జిల్లా లో తనిఖీలలో పట్టుబడింది.

– గత కొద్ది రోజుల క్రితం స్థానిక పైడితల్లి ఆలయం వద్ద ఒక ప్రైవేటు ట్రావెల్ బస్సుకు అందించేందుకు సిద్ధంగా ఉన్న నగదును సినీ పక్కిలో కొంతమంది దోచుకెళ్లిన సంఘటన.

– ఒడిస్సా నుంచి గంజాయిని అందమైన రకరకాల ప్యాకింగ్లలో ప్రైవేట్ బస్సుల్లో తరలిస్తున్నారు.

– నరసన్నపేట నుండి బంగారాన్ని నగలను అట్ట బాక్సుల్లో ప్యాకింగ్ చేసి తరలిస్తున్నారనే సమాచారం.

– లక్షల విలువ చేసే సరుకు అక్రమ రవాణాకు వేదికగా స్థానిక కొత్త బస్టాండ్ ప్రాంతం కనిపిస్తుంది.

– నరసన్నపేటలో బంగారం వ్యాపారులు యాసిడ్ తో కరిగించిన బంగారాన్ని వివిధ రకాల ఆభరణాలు తయారీకి ప్రైవేట్ ట్రావెల్స్ ద్వారా వివిధ పట్టణాలకు తరలిస్తున్నారని సమాచారం.

ఈ అక్రమ రవాణాపై అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వఆదాయానికి గండికొడుతూ అనుమతి లేని రవాణా ద్వారా దోపిడీకి పాల్పడుతున్న వారిపై నిఘా పెంచి చర్యలు చేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు

### నిరుద్యోగ గ్రామీణ యువతకు ఉద్యోగ అవకాశాలు



ఆమదాలవలస, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్నిరుద్యోగ గ్రామీణ యువతకు నైపుణ్య శిక్షణ, ఉద్యోగ అవకాశాలు స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ ద్వారా కల్పిస్తున్నట్లు ఆముదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ కార్యాలయము నుంచి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీన దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో 18 నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించచడం జరుగుతుం దన్నారు. ఈ శిక్షణ కాలంలో ఉచిత వసతి, భోజనం, యూనిఫామ్ ఉచితంగా అందించచడం జరుగుతుందన్నారు. శిక్షణ కోసం సీడప్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దీంతోపాటు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి పథకములు ఏర్పాటు చేసుకోవడానికి సబ్సిడీ రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్ ద్వారా అర్హత కలిగిన ఎస్సీ కులస్తులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

### దేశంలో శాంతి భద్రతలు

# నెలకొనాలని ప్రార్థనలు

- న్యూ లైఫ్ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో దేశ ప్రజలు క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు



– రణస్థలం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్ :

గుడఫ్రేడ్ సందర్భంగా శుక్రవారం రణస్థలం మండల కేంద్రంలో జె ఆర్ పురం వెంకటేశ్వర కాలనీ లో న్యూ ప్రేయర్ చర్చ్ ఆధ్వర్యంలో దేశప్రజలుకొరకు, దేశక్షేమం, రాష్ట్రము క్షేమం, కోసం, దేశంలో శాంతి భద్రతలు నెలకొల్పాలని ప్రత్యేక ప్రార్ధనలు జరిగినది. ఈ సందర్భంగా దైవ సేవకులు కే సాల్మన్ రాజు, వి యేసు రత్నం గుడ్ ఫ్రైడే సందర్భంగా యేసుక్రీస్తు శిలువ వేసేటప్పుడు శిలువులో పలికిన ఏడు మాటలను వివరిస్తూ యేసుక్రీస్తు శిలువలో ఈ ఏడు మాటలు ద్వారా ప్రపంచానికి ఒక శాంతి సందేశం అందించారని ప్రతి ఒక్కరు కూడా ఏడు మాటలు ధ్యానించుకుంటే క్రీస్తు చూపించినటువంటి ప్రేమ ప్రతి ఒక్కరిలో ఉంటుందని క్రీస్తు ప్రేమ కంటే ఈ లోకములో ఏది గొప్ప కాదని ఆ ప్రేమలో ప్రజలంతా నడుచుకోవాలని అన్నారు. ఈ ప్రార్థన కార్యక్రమం లో పాస్టర్. వి. చిన్నమ్మాలు, భక్తులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

## జీసస్ దీవెనలు ప్రజలు ప్రభుత్వంపై ఉండాలి

**- గుడ్ ఫ్రైడే సందర్బంగా సెయింట్ థెరిస్సా ఆఫ్ చైల్డ్ జీసస్ చర్చి ప్రార్ధనలో పాల్గొన్న ఎంపీ కలిశెట్టి.**



రణస్థలం, ఏప్రిల్ 19, మేజర్ న్యూస్: రణస్థలం మండల కేంద్రంలో సెయింట్ తెరిసా ఆఫ్ చైల్డ్ జీసస్ చర్చ్ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు సిలువ సన్నివేశంలో తో రామ్ తీర్థం జంక్షన్ నుండి ఆర్.సి.యం చర్చి వరకు సన్నివేశాన్ని ప్రదర్శిస్తూ వందలాదిమంది భక్తులు ఆధ్వర్యంలో క్రీస్తు ప్రేమను ప్రదర్శిస్తూ ప్రజలకు జీసస్ ప్రేమను వివరిస్తూ ప్రదర్శించచడం జరిగింది. ఈ గుడ్ ఫ్రైడే కార్యక్రమానికి విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొని మాట్లాడుతూ యేసు క్రీస్తు ప్రేమ కలిగి ప్రతి ఒక్కరూ మెలగాలని అలాగే ప్రజల పైన ప్రభుత్వాలపైన దేవుని దీవెనలు ఉండాలని ఆకాంక్షించి ప్రార్థించారు. ఈ సందర్భంగా గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు భక్తులకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్. సి ఎం చర్చి ఫాదర్ మరియు భక్తులు పాల్గొన్నారు.విజయనగరం జిల్లా పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు గారు ఈరోజు గుడ్ ఫ్రైడే సందర్బంగా రణస్థలం మండలం, %జీ=% పురం లో %యా%. థెరిస్సా ఆఫ్ చైల్డ్ జీసస్ చర్చి లో ఫాథర్స్ సమక్షంలో క్రీస్తు ప్రార్ధనలలో పాల్గొని ప్రభువు దీవెనలు ప్రజల పై, ప్రభుత్వం పై ఉండాలని ఆకాంక్షించారు

# శ్రీ జ్ఞాన జ్యోతి లో ఐఐటి అవగాహన సదస్సు..

**- ముఖ్యఅతిథిగా మెంటర్స్ అకాడమీ ఐఐటీ ఫౌండర్ మోహన్.**

నరసన్నపేట ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:

శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు విద్యార్థుల తల్లిదండ్రులకు ఐఐటి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెంటార్స్ అకాడమీ ఐఐటి ఫౌండర్ మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాలలో నిర్వహిస్తున్న ఐఐటి బోధన పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. ప్రతి చూపిన విద్యార్థులకు ప్రగతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాగోటి రామకృష్ణ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ చూపాలని, రానున్న కాలంలో ఐఐటి ఆవశ్యకతను విద్యార్థులకు ఎంతో అవసరమని



అన్నారు. ప్రాథమిక దశలో ఐఐటి పునాదులు వేయాలనే సంకల్పంతో విద్యార్థులకు శ్రీ జ్ఞాన జ్యోతి పాఠశాల అందిస్తున్న సదవకాశాన్ని విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీ జ్ఞాన జ్యోతి స్కూల్ మేనేజ్మెంట్ సభ్యులు వెలమల భాస్కర్ రావు , బోర రామారావు , తత్ర సత్యనారాయణ , పోగోటి లక్ష్మీ మరియు ఉపాధ్యాయ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు..

# 24 నుంచి ఆమదాలవలసలో టీ20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్

ఆమదాలవలస, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్

ఆమదాలవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో టీ 20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు సీఎంసీసీ క్రికెట్ ఆసోసియేషన్ అధ్యక్షులు తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ టోర్నమెంట్ను ఈ ఏప్రిల్



24వ తేదీ నుంచి మే నెల 25వ తేదీ వరకు నెల రోజుల పాటు నిర్వహించచడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 22వ తేదీన పాల్గొన్న టీములను లాటరీ తీయబడునని వివరించారు. ఈ నెల 22వ తేదీ సాయంత్రం 4 గంటల లోగా ఆసక్తి ఉన్న టీములు వారి ఎంట్రీని నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. టీములు ఎంట్రీ చేసుకునే జట్లు, ఇతర వివరాలకు 98480 33159 నెంబర్ను సంప్రదించాలన్నారు.

# ఇది ఎంపీడీవో సమావేశం మందిరం పరిస్థితి

## నిధులు ఉన్న పట్టించుకోని వైనం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** ది గుమ్మ లక్ష్మీపురం మండల పరిషత్తు సమావేశ మందిరం పై కప్పు దుస్థితి. ఎక్కడో పాడుబడిన భవనం లాగా కనిపిస్తున్నప్పటికీ సాక్షాత్తు అన్ని రకాల సర్వసభ్య సమావేశాలతో పాటు, పలు రకాల సమావేశాలను, వీడియో కాన్ఫరెన్స్ లను, దృశ్య శ్రవణ సమావేశాలు జరుగుతుంటాయి ఇక్కడ. కానీ ఈ సమావేశ మందిరాన్ని కనీసం పట్టించుకునే నాధుడే కనిపించడం లేదనీ పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు వాపోతున్నారు. ప్రతి ఏడాది మండల పరిషత్ కార్యాలయానికి చిన్న చిన్న మరమ్మతుల కోసం, కార్యాలయం నిర్వహణ కోసం పలు రకాల నిధులు ప్రభుత్వం మంజూరు చేస్తుంటుంది కానీ, ఆ నిధులు ఏమవుతున్నాయో కూడా తెలియని పరిస్థితి. కనీసం వెయ్యి రూపాయలు పెడితే సమావేశ మందిరం పైకప్పు సీలింగ్ పూర్తిగా తయారు చేయవచ్చు కానీ గత మూడు నాలుగు సంవత్సరాల నుంచి ఈ సీలింగ్ పాడైపోయినప్పటికీ ఈ సమావేశం మందిరంలోనే సమావేశాలను ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాస్థాయి అధికారులు కూడా అప్పుడప్పుడు వచ్చేటప్పుడు ఇదే సమావేశం మందిరంలో సమావేశాలను నిర్వహిస్తూ ఉంటారు. కనీసం వారికి కూడా సమావేశ మందిరం పైకప్పు కనిపించడం లేదేమోనని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమావేశ మందిరం పైకప్పును మరమ్మతులు చేసి ఆకర్షవంతంగా తీర్చిదిద్దుతారని పలువురు అనుకుంటున్నారు.

## మండలంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



**సీతానగరం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల లోని చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈమేరకు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.మండల కేంద్రంలో ఆర్ సి ఎం. లూథరన్ చర్చలలో గుడ్ ఫ్రైడే సందర్భంగా ఆయన చర్చిలో ఫాదర్. పాస్టర్లు ఆధ్వర్యంలో పుర ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు.ఈకార్యక్రమంలో దాదాపు అన్ని గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ణ

## జీసీసీ ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేయాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్:** రాష్ట్ర గిరిజన సహకార సంస్థ ద్వారా గిరిజనుల వద్ద నుండి జీడిపిక్కలు కొనుగోలు చేయాలని ఏపీ గిరిజన సంఘం నాయకులు కోలక అవినాష్ డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం గుమ్మలక్ష్మీ పురంలో విలేకరులతో మాట్లాడుతూ, పార్వతీపురం మన్యం జిల్లా గిరిజన ప్రజలు జీడి ఫలసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని, ఈ కారణంగానే జిసిసి ద్వారా జీడిపిక్కలు కొనుగోలు చేసి గిరిజనులకు గిట్టుబాటు ధర కల్పించాలని విజ్ఞప్తి చేశారు. జిసిసి ద్వారా జీడిపక్కల కొనుగోలు చేస్తే గిరిజన రైతులు తాము పండించే జిడిపిక్కలను దళారులకు అమ్మకుండా జిసిసి కొనుగోలు కేంద్రాలకు తీసుకు వస్తారని అన్నారు.కావున సంబంధిత గిరిజన సహకార సంస్థ ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు.

# అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి



**రామభద్రపురం, ఏప్రిల్ 18. మేజర్ న్యూస్ :** వేసవి కాలంలో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, వీటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాడంగి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఈ. రామసూర్యారావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్థానిక పెట్రోల్ బంకు వద్ద మాక్డ్రిల్ నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నికి ఆహుతవుతున్న గ్యాస్ సిలెండర్ను ఎలా ఆపాలో చేసి చూపించారు. అలాగే ఈ అగ్ని ప్రమాదాలపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అలాగే వ ఎహిళలు గ్యాస్పొయ్యి వంటచేస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎల్పీజీ గ్యాస్ వాడకం అయిన వెంటనే రెగ్యులేటర్ వాల్వు ఆపివేయాలని, మండుతున్న స్టవ్లో కిరోసిన్ వేయరాదని, వంటగదిలో డీజిల్, పెట్రోల్ అదనపు సిలెండర్లు ఉంచరాదని తెలిపారు. ఇంటి నిర్మాణాల్లో ఐఎస్ఐ మార్కు కలిగిన ఎలక్ట్రికల్ వైరింగ్ మాత్రమే ఉపయోగించాలన్నారు. ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదాలు జరిగితే ఎళ్లప్పుడు నీటిని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అనంతరం అగ్ని ప్రమాదాల నివారణలో తీస ఎకోవాల్సిన జాగ్రత్తలపై కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్వ సీహెచ్కె.రమణ, డీవోపీ అప్పలరాజు, ఫైర్మేన్లు సిద్దాబత్తుల రవికుమార్, రామారావు, బి. నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించాలని మండల పరిధిలోని చిలకాం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు కంచుమోజు రామ్మోహన రావు అన్నారు.మండలంలోని మరుపెంట పంచాయతీ పరిధిలోని గొల్లవానివలస గ్రామంలో మన ఊరు మనబడిని కాపాడుకుందాం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠ శాలల్లో విద్యార్థులను చేర్పించాలని తెలియజేశారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు రామ్మోహ నరావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యా బోధన చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగులు, యూనిఫాం, తదితర వాటిని అందజేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన తూముల శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎన్నికల కమిటీ ఆదేశానుసారం సంస్థాగత ఎన్నికలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** కురుపాం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్ని కలు తెలుగుదేశం పార్టీ ఎన్నికల కమిటీ ఆదేశానుసారం, అదే విధంగా పార్టీ యొక్క నియమ నిబంధనలకు లోబడి గ్రామ కమిటీలు, మరియు మండల స్థాయి ఎన్నికలు జరగనున్నాయని కురుపాం నియోజకవర్గ పరిశీలకులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆరేటి మహేష్ బాబు వెల్లడించారు.ప్రతి మండలం లో విస్తృత స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి బూత్ స్థాయి నుంచి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరుగుతుందన్నారు.అదేవిధంగా పోటీ ఉన్నచోట ఐవీఆర్ఎస్ ద్వారా మెజారిటీ అభిప్రాయాన్ని పరిగణ లోకి తీసుకోవడం జరుగుతుందన్నా రు. పోటి లేని చోట ఏకగ్రీవంగా ఆమోదించడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈమేరకు తెలుగుదేశం పార్టీ ఎన్నికల నియామావళికి సంబంధించి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పత్రికా ముఖంగా ఎటు వంటి ప్రకటనలు,వివాదాస్పద వ్యాఖ్యలు చేయకూడదని తెలి పారు. వివిధ హోదాలలో ఉన్న నాయకులకు ఏమైనా సమస్యలు ఉన్నా, ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నా కురుపాం నియోజకవర్గం శాసన సభ్యులుదృష్టికి లేదా కురుపాం నియోజకవర్గ పరిశీలకుల దృష్టికి తీసుకువచ్చి సమస్య పరిష్కరించుకోవాలే తప్ప బహిరంగంగా ఎటువంటి ప్రకటనలను చేయవద్దని తెలియజేశారు.

# విశ్వమానవాళికి క్రీస్తు సిలువపై చూపిన ప్రేమ సందేశమే గుడ్ ఫ్రైడే



**బొబ్బిలి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** సిలువపై నుంచి క్రీస్తు విశ్వమానవాళి కి అందించిన ప్రేమ సందేశమే మంచి శుక్రువారమని (గుడ్ ఫ్రైడే) లూదరన్ చర్చ్ పాస్టర్ రెవరెండ్ జాన్ విక్టర్ వాక్య సందేశాలను అందించారు గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక మహారాణి పేటలో గల సైంట్ ఆంథ్రూస్ లూదరన్ చర్చ్ లో డెలిగేట్ జె సి రాజు ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీస్తు సిలువపై మాట్లాడిన ఏడు అమృత వాక్కులను తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరు ఎరుగరు కనుక వీరిని క్షమించు, నేడు నీవు నాతో కూడా పరదైసులో ఉందువు, అమ్మా ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను ,నా దేవా, నా దేవా నన్నెందుకు చేయి విడనాడితివి , నేను దప్పిగోనుచున్నాను ,సమాప్తమైనది ,తండ్రీ నీ చేతికి నా ఆత్మను అప్పగించు కొనుచున్నాననెను అను వాటిని జె సి రాజు తో పాటు సంఘ సభ్యులు పి రాజు, రమణ మాస్టర్, ప్రియాంక ,శారా వజ్రకుమారి ,డేవిడ్ విక్టర్ లు బోధించారు.అనంతరం పాస్టర్ జాన్ విక్టర్ సందేశాలను అందిస్తూ క్రీస్తు ప్రభువు మాన వాళి పాప పరిహారార్థం సిలువపై ప్రాణ త్యాగం చేశారని , ప్రభువు చాటి చెప్పిన కరుణ సేవ,మానవీయత , క్షమాపణ, ప్రేమ సిలువపై క్రీస్తు ప్రభువు సాక్షాత్కరింపచేసారని అన్నారు. లోక ప్రజలందరకూ క్రీస్తు సిలువపై బోధించిన సప్త సూక్తులే ఆదర్శం, అనుసరణీయం అని అవి మానవ జీవితాన్ని పునీతం చేస్తాయని అన్నారు. ఈ సందర్భంగాఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ప్రత్యేక పాటలు, వాక్య పఠనాలను ఆలపించారు. సంఘ ప్రతినిధులు పి వి ఏ మెర్సీ బాయ్, ఝాన్సీ,జె డి విక్టర్, శేఖర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ దేవత పండగను విజయవంతంగా నిర్వహించండి



**పార్వతీపురం, ఏప్రిల్ 18,మేజర్ న్యూస్ :** పార్వతీపురం శ్రీ ఇప్పలపోలమ్మ అమ్మవారు పండగను విజయంతగా నిర్వహించాలని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఉత్సవ కమిటీ సభ్యులను సూచించారు. శుక్రవారం ఉదయం ఉత్సవ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉత్సవాన్ని పార్టీలకు అతీతంగా నిర్వహించాలని, ఎటువంటి గొడవలకు తావు లేకుండా కమిటీ సభ్యులు దగ్గరుండి ఏర్పాట్లు చూడాలని అన్నారు. గతంలో ఎన్నడూ జరపని విధంగా ఈ ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాలని అన్నారు. ఉత్సవాన్ని అంగరంగ వైభవంగా జరిపించాలని సూచించారు. ఈ ఉత్సవానికి నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. అనంతరం శ్రీఇప్పలపోలమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

**సీతంపేట ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** సీతంపేట విచారణలోని కతోలిక క్రైస్తవ విశ్వాసులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే పర్వదినాన్ని జరుపుకున్నారు.ఈ సందర్భంగా యేసుక్రీస్తు సిలువ మీద పడిన శ్రమలను అప్పటి కాలానికి తగినట్లుగా వేషధారణలతో ప్రదర్శించారు.కంబగూడ లొయోలా సెంటర్ నుండి గొయిది ఫాతిమామాత దేవాలయం వరకు పాదయాత్ర చేసుకొంటూ వెళ్లారు. ఈ సందర్భంగా పాపుల కొరకై తన రక్తం ధారబోసి సిలువలో యేసుక్రీస్తు మరణం పొందారని విచారణ ఫాదర్లు విద్యాసాగర్, శౌరి లు అన్నారు. ఈ కార్యక్రమంలో సిస్టర్స్ ఝాన్సీ, సుదీప్త, పెద్ద సంఖ్యలో విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.


# ఉత్తరాంధ్ర అభివృద్ధే కూటమి లక్ష్యం: నాగార్జున



**చీపురుపల్లి ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్ర అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున స్పష్టం చేశారు. చీపురుపల్లిలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. పరిశ్రమలను తీసుకువచ్చి ఉత్తరాంధ్ర ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు శ్రమిస్తున్నారని చెప్పారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ హయాంలో వచ్చిన ఎన్నో పరిశ్రమలు వైసీపీ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలు, దౌర్జాన్యాల కారణంగా రాష్ట్రం నుంచి ఫ్రాంక్లిన్ టెంపుల్ టన్, లూలు, ఐటీ సంస్థలు, ఇతర పరిశ్రమలు వెళ్లిపోయాయని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ ల కృషి ఫలితంగానే రాష్ట్రానికి తిరిగి పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు తరలి వస్తున్నారని చెప్పారు. 9 నెలల్లోనే రూ.7 లక్షల కోట్లకుపైగా పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. ఇప్పటికే 48,789 మంది యువతకు ఉద్యోగాలు లభించాయన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దిశగా ఏపీ అడుగులు వేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం బోగస్ సమ్మిట్లతో కాలయాపన చేసిందన్నారు. తమ ప్రభుత్వంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఒక్క రోజు ముంబై పర్యటనతో ప్రపంచ దిగ్గజ సంస్థ రిలయన్స్ కంపెనీ రూ.65 వేల కోట్లతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతుందన్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ సంస్థ రూ.1,35,964 కోట్ల పెట్టుబడులు పెట్టనుందని చెప్పారు. విశాఖలో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు చేయబోతుందని తెలిపారు.

టీసీఎస్ కంపెనీ వారికి అతి తక్కువ ధరకే భూములు కేటాయింపు చేశారని వైసీపీ నాయకులు గగ్గోలు పెట్టడం ఆశ్చర్యంగా ఉందన్నారు. దేశంలో హైదరాబాదు, బెంగళూరు, చెన్నై లాంటి నగరాలతో పోటీ పడాలంటే పారిశ్రామిక వేత్తలు కంపెనీల ఏర్పాటుకు కావలసిన మౌలిక సదుపాయాలు, రాయితీలు కల్పించాలన్నారు. టీసీఎస్ కంపెనీ ఏర్పాటు వలన 1200 మంది ఉత్తరాంధ్ర ప్రాంత యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. వీటితో పాటు హోటళ్లు, రిసార్టులను టాటా సంస్థ పెట్టబోతుందన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.40 వేల కోట్లు పెట్టుబడులు పెట్టబోతున్నట్లు ప్రకటించిందన్నారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు విజన్ ను మెచ్చుకోవడం, రాష్ట్రంలో పెట్టుబడి పెడతామని హామీ ఇవ్వడం స్వర్ణాంధ్ర విజన్ 2047 విజయాన్ని సూచిస్తోందని గుర్తు చేశారు. వైసీపీ పాలనలో విధ్వంసాలు తప్ప చెప్పుకోవడానికి ఏం ఉన్నాయని నాగార్జున ప్రశ్నించారు.

## భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే ర్యాలీ



**పాలకొండ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ :** సర్వ మానవాళి రక్షణ కోసం యెహోవా దేవుని కుమారుడు క్రీస్తు సిలువపై బలి అర్పణ చేయడమే గుడ్ ఫ్రైడే అని స్థానిక ఆర్ సి ఎం చర్చ్ ఫాదర్ పి.సుందర్ రావు తెలియజేశారు. శుక్రవారం క్రీస్తు సిలువ మరణానికి సంబంధించి రెండు వేల ఏళ్ళ క్రితం జరిగిన పరిణామాలపై క్రీస్తు వేషధారణతో పాలకొండ పట్టణ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులు సిలువలు పట్టుకొని లోక రక్షకుని సిలువ మరణం పట్ల ఆవేదనతో గీతాలాపన చేశారు. అనంతరం దేవాలయం వద్ద ఏర్పాటుచేసిన క్రీస్తు సిలువకు ముందు జరిగిన సంఘటనలను గుర్తు చేసుకుంటూ ప్రార్థన చేశారు.

## సాకిగెడ్డ పరిసర ప్రాంతంలో చెక్ డ్యాం నిర్మించాలి





**పార్వతీపురం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ :** సాకిగెడ్డ పరిసర ప్రాంతంలో చెక్ డాం నిర్మించాలని, తద్వారా మా సాగు పొలాలకు సాగునీరు అందుతుందని పార్వతీ పురం మండలం తాళ్లబురిడి గ్రామ రైతులు పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజాదర్బార్లో రైతులు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తప్పనిసరిగా మీ సమస్య పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి సంబంధించిన వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం పట్నంలోని పలు సమస్యలపై అందిన విడుతులను పరిశీలించి వెంటనే ఆ సమస్య వద్దకు వెళ్లి పరిశీలించి పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు. అలాగే శ్రీ ఇప్పల పోలమ్మ అమ్మవారు ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని ఆయన దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ(జయబాబు), కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ గొట్టాపు వెంకట్ నాయుడు, టిడిపి నాయకులు, తదితరులు ఉన్నారు.

## గుడ్ ఫ్రైడే సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** గుడ్ ఫ్రైడే సందర్భంగా మండల పరిధిలోని ఆయా గ్రామాల లోని చర్చిల్లో శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈమేరకు గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ సోదర, సోదరీమణులు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే సందర్భంగా గరుగుబిల్లి విచారణ కర్త ఫాదర్ జోసఫ్ రమేష్ ఆధ్వర్యంలో పుర ప్రదర్శన కార్యక్రమము నిర్వహించారు. ఈకార్యక్రమంలో దాదాపు తొమ్మిది గ్రామాలకు చెందిన క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గరుగుబిల్లి విచారణ కర్త ఫాదర్ జోసఫ్ రమేష్ మాట్లా డుతూ గుడ్ ఫ్రైడే యొక్క గొప్ప తనం మరియు ప్రాముఖ్యతను వివరించారు.

## నల్ల బెల్లం అమ్మకాలపై నిఘా పెట్టాలి

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురం, కురుపాం, జిఎం వలస గిరిజన ప్రాంతాల్లో నాటు సారా తయారీ జరుగుతున్న నేపథ్యంలో ఈ నాటు శారా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం ఇతర సామాగ్రి అమ్మకాలు రవాణా పై దృష్టి పెట్టాలని పరిశీలకులు భావిస్తున్నారు. ఇటీవల కురుపాం ఎక్సైజ్ శాఖ వారు ప్రతి రోజు నాటు సారా తయారీపై దాడులు చేస్తున్న నేపథ్యంలో నాటు శారా తయారీని పూర్తిగా అరికట్టడానికి నల్ల బెల్లం అమ్మకాలు పై దృష్టి పెట్టాలని, నల్ల బెల్లం అమ్మకం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని భావిస్తున్నారు. నాటు తయారీలో నల్ల బెల్లం తో పాటు కిక్ కోసం అమ్మోనియా, బ్యాటరీ పౌడర్, ఇతర ప్రమాదకర రసాయనాలు వాడుతున్నారని తెలిసింది. ఈ కారణంగా సార తాగే వ్యక్తులు ఆరోగ్యం పూర్తిగా చెడిపోతుందని వైద్యులు చెబుతున్నారు. ఒకానొక సమయంలో నాటు సారా త్రాగేవారు మరణించే ప్రమాదం ముందుంటున్నారు. కావున సంబంధిత అధికారులు నల్ల బెల్లం తయారీ దారులపై తో పాటుగా నల్లబెల్లం ఇతర సారా తయారీ సామాగ్రి అమ్మే వారిపై తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## వర్షాలు కురుస్తుండడంతో నవధాన్యాలను సద్వినియోగం చేసుకోవాలి



**పాచిపెంట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** వేసవికాలంలో వర్షాలు కురుస్తుండడంతో నవధాన్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు రైతులకు సూచించారు. మండలంలో కర్రివలస గ్రామంలో నవధాన్యాల పంటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో కొల్లి తిరుపతిరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ అడపా దడపా రసాలు పడుతుండడంతో రైతులు దుక్కులు దున్ని నవధాన్యాలు చల్లుకుంటే నేల సారవంతంగా ఉంటుందని తెలిపారు. నవధాన్య విత్తనాలు పచ్చిరొట్ట విత్తనాల కంటే మెరుగ్గా భూమి లోపల మరియు బయట జీవవైవిధ్యాన్ని పెంచి పర్యావరణాన్ని కాపాడుతుందని అన్నారు. ఏక పంట విధానంలో ప్రతి సేజనలో ఒకే పంట వేస్తున్నాడు వలన ఒకే రకమైన వేరు వ్యవస్థలు ఒకే రకమైన జీవజలానికి నిలయంగా మారుతాయి కాబట్టి భూమి లోపల ఉన్న అన్ని పోషకాలను పంటకు అందించాలంటే నవధాన్యాలు చల్లడం వలన భూమి లోపల అనేక రకాల పంటలతో అనేక రకాల వేరు వ్యవస్థలు ఉండడం వలన అనేక రకాలైన సూక్ష్మజీవులకు నిలయంగా మారుతుందని అన్నారు. తద్వారా అనేక రకాల పోషకాలను పంటలకు అందించడం సాధ్యమవుతుందని తెలిపారు. కాబట్టి రైతులు తమ పంట పొలాలను సారవంతం చేసుకునేందుకు నవధాన్యాలను తప్పనిసరిగా చల్లుకోవాలని సూచించారు. ఇప్పటికే మండలంలో 2000 కేజీల నవధాన్యాలను రైతులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వీటిని ప్రస్తుతం వెయ్యబోయే మొక్కజొన్న మరియు పత్తి పంటలకు ముందుగా చల్లుకుని కలియ దున్నుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ టు విజయ్, ఐ సి ఆర్ పి సుమలత మరియు ప్రకృతి సిబ్బంది పాల్గొన్నారు.

## మరణించిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన పుష్ప శ్రీవాణి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ :** గుమ్మలక్ష్మీ పురం మండలం, వంగర గ్రామంలో పంచాయతీ సర్పంచ్ తిరుపతి తల్లి మరణించిన విషయం తెలుసుకున్న కురుపం మాజీ ఎమ్మెల్యే పాముల శ్రీవాణి శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. కార్యకర్తలు తమ గుండెల్లో ఎల్లప్పుడూ ఉంటారని అన్నారు. ఈమె వెంట ఎంపీపీ కే.ధీనమయ్య, వైస్ ఎంపీపీ ఎన్.శేఖర్, వైసిపి మండల నాయకులు, సర్పంచ్ లు ఎంపీటీసీ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విజయచంద్రను మర్యాద పూర్వకంగా కలిసిన సూపరింటెండెంట్



**పార్వతీపురం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ గా వై.శివ నాగజ్యోతి నియమితులయ్యారు. ఈమె శుక్రవారం ఎమ్మెల్యే విజయచంద్రను మర్యాదపూర్వకంగా కలుసుకొన్నారు. ఈ సందర్భంగా శివ నాగజ్యోతి ఎమ్మెల్యే విజయచంద్రకు పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. జిల్లా ఆసుపత్రిని అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందజేస్తామని, ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందేలా తమరు కృషి చేయాలని ఎమ్మెల్యే సూపరింటెండెంట్ కు ఆదేశించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు, జిల్లా ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## యేసుక్రీస్తు ప్రేమ, త్యాగానికి ప్రతీక 'గుడ్ ఫ్రైడే'



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 (మేజర్ న్యూస్:** సర్వమానావలి పాప విమోచన కొరకై క్రయదణముగా సిలువలో తన ప్రాణాన్ని" భళిగా " అర్పించిన యేసుక్రీస్తు యొక్క మరణ దినాన్ని పురస్కరించుకొని జరుపుకొనే ప్రత్యేక దినమే ఈ శుభ శుక్రవారం. ఇందులో భాగంగా శుక్రవారం అగాపే పుల్ గాస్పల్ చర్చ్ అయినటువంటి మండ గ్రామంలో క్రైస్తవ సహోదరులు అంతా భక్తి శ్రద్ధలతో ప్రార్ధనలు నిర్వహించారు. ఈ మేరకు ఓఫిర్ మినిస్ట్రీస్ ఇంటర్ నేషనల్ పార్వతీపురం మన్యం జిల్లా అధికార ప్రతినిధి పాస్టర్. వి. నిరీక్షన్ కుమార్ శుభ శుక్రవారం యొక్క ప్రాధాన్యతను, గొప్పదనాన్ని వివరించారు. మానవాలి పట్ల ప్రేమ, నిశ్శహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, అవదులు లేని త్యాగం మనందరికీ ఇది ఆచరనీయం అని భోదించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కురుపాం నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ కో-ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మాట్లాడుతూ, క్రీస్తు యొక్క త్యాగదనానికి ఈ శుభశుక్రవారం ప్రతీక అని స్లాఘించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ పాలక సురేష్ కుమార్, సంఘ పెద్దలు మహిమ కుమార్, ఇస్సాకు, కాలేబు పాల్గొన్నారు.

## డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** కురుపాం మండలం, మొండెంఖల్ మరియు ఉదయపురం పంచాయతీలలో శుక్రవారం ఎంపీడీవో జే. ఉమా మహేశ్వరీ ఆధ్వర్యంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీడీవో ఉమామహేశ్వరి మాట్లాడుతూ, గ్రామ ప్రజలు కాలువలు మురికి గుంతలో బ్లీచింగ్లు పిచికారి వంటివి చేయించుకోవాలని, దోమల నివారణ చేసుకోవాలని కోరారు. వీధి కాలువులు మురుగు లేకుండా ఉంటే దోమలకు ఆస్కారం లేకుండా ఉంటుందని అన్నారు. దీంతో గ్రామాల్లో స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ ఏపీవో బావాజీ, పంచాయతీ సెక్రె టరీ, వెల్ఫర్స్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఏవన్నములు,ఆశ వర్కర్లు, సిహెచ్డబ్ల్యులు, మహిళా సంఘ అధ్యక్షులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోలార్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమిని కేటాయించాలి



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని ఎస్ సి, ఎస్ టి, ప్రాంతాల పరిధిలో ప్రభుత్వ ఆదేశాల మేరకు సోలార్ పవర్ యూనిట్ ను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలమును కేటాయించాలని మండల విద్యుత్ శాఖ ఏఈ బడే శ్రీనువాసనాయుడు తహసిల్దార్ కార్యాలయం అధికారులను కోరారు. ఈమేరకు ఎస్ సి, ఎస్ టి, ఏరియా పరిధిలో ప్రభుత్వ స్థలమును కేటాయిస్తే సోలార్ పవర్ యూనిట్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల ఉప తహసిల్దార్ బూరాడ సుందర రావుకు తెలియజేశారు. సోలార్ పవర్ యూనిట్ ద్వారా ఎస్ సి, ఎస్ టి, కాలనీలతో పాటు ఇతర ప్రాంతా లకు విద్యుత్ సరఫరా చేయడం జరుగుతుందని ఏఈ శ్రీనివాస నాయుడు తెలిపారు. గ్రామ పంచా యతీల వారీగా సోలార్ పవర్ యూనిట్లు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వ స్థలమును వీలున్నంత త్వరలో అప్పగించాలని ఉప తహసి ల్దార్ సుందరరావును కోరడం జరిగిందని ఏఈ పేర్కొన్నారు.




## స్వర్ణ ఆంధ్రా - స్వచ్ఛ ఆంధ్రాను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**పార్వతీపురం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ :** శనివారం నిర్వహించే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై జిల్లా కలెక్టర్ శుక్రవారం టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం జరగాలన్నారు. "ఇ వేస్ట్ మేనేజ్మెంట్" శీర్షికన ఈ నెల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన చెప్పారు. ప్రతి కార్యాలయంలోనూ కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొని పరిశుభ్ర వాతావరణ నెలకొనే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు, మండల అధికారులు మండల స్థాయిలో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. అవగాహన కల్పించడంతో కూడిన కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టుటకు కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేయాలని కలెక్టర్ చెప్పారు. ఒకసారి వినియోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం, కార్యాలయంలో ఇ వేస్ట్ నివారణకు తగిన చర్యలు చేపట్టడం, పట్టణ ప్రాంతాల్లో ఇ వేస్ట్ సేకరణ చేసి నిల్వ చేయుటకు అవసరమగు ప్రదేశాలను గుర్తించాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతంలో పదివేల జనాభా కంటే ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఈ కార్యకలాపాలను చేపట్టడంలో చురుగ్గా పాల్గొనాలని ఆయన అన్నారు. చెత్త నుండి సంపద తయారు కావాలి జిల్లాలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలన్నీ పనిచేయాలని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో గల 212చెత్త నుండి సంపద కేంద్రాల నుండి వర్మి కంపోస్టు ఉత్పాదకత జరగాలని ఆయన స్పష్టం చేశారు. వర్మీ కంపోస్టు విక్రయం చేసి స్వయం సాధికారత సాధించాలని ఆయన సూచించారు.

## దోమలు వ్యాప్తి చెందకుండా నిర్మూలించాలి



**పార్వతీపురం,ఏప్రిల్18, మేజర్ న్యూస్ :** దోమలు వ్యాప్తి చెందకుండా లార్వా దశలోనే చర్యలు చేపట్టాలని దోమల వ్యాప్తి నిర్మూలించడానికి డ్రైడే అందరికీ అనువైన,సులభమైన,ఉత్తమమైన పద్ధతి అని ఆరోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. వెంకంపేట గ్రామంలో ఫ్రైడే-డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం పర్యవేక్షణ చేశారు.ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటానికి ఆస్కారం ఉన్న ప్రదేశాలు,పాడైన,నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ డబ్బాలు,కుండీలు,టైర్లు,వాడని రుబ్బురోళ్ళు,ప్లాస్టిక్ కప్పులు లలో నీటి నిల్వలు గుర్తించి పారబోయించారు.దోమల లార్వా పెరగడానికి అనువుగా ఉన్న ప్రదేశాలను గ్రామంలో గుర్తించి వెక్టార్ కంట్రోల్ హైజీన్ యాప్ లో వైద్య సిబ్బంది మొబైల్ ఫోన్ ద్వారా అప్లోడ్ చేయడం జరిగింది. పంచాయతీ సిబ్బందితో కలిసి తదుపరి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గ్రామంలో జ్వరాలు ఏమైనా గుర్తించడం జరిగిందా అని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.డాక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ రానున్న కాలంలో జ్వరాలు ప్రబలకుండా ఉండాలంటే దోమల వ్యాప్తిని అరికట్టాలని ఇందుకు అనేక పద్ధతులు ఉన్నాయని,అయితే డ్రైడే నిర్వహణ ఆచరించడానికి ప్రతీ ఒక్కరికీ అనువైన,సులభమైన మార్గం అని,అంతేకాక చిన్నచిన్న లార్వా ప్రదేశాలను కూడా గుర్తించి,నిర్మూలనకు ఉత్తమైన మార్గమని తెలిపారు.అనంతరం గ్రామంలో ఎన్సీడి సర్వే తీరుపై ఆరా తీసి ఆన్లైన్ నమోదు పరిశీలించారు.మంచానికి పరిమితమైన దీర్ఘకాలిక రోగి గృహ సందర్శన చేసి ఆరోగ్య స్థితి పరిశీలించి తగు సూచనలు చేశారు.దీర్ఘకాలిక రోగుల ఆరోగ్యాన్ని వైద్య సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ మందులు వాడుతున్న తీరును గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిడెమిక్ ఈఓ సత్తిబాబు, వైస్ ఎంపిపి ఎస్. జగన్నాథం, సూపర్వైజర్ జయగౌడ్,ఏఎన్ఎం జివిం రత్నం,ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగ మాధవి



**పూసపాటిరేగ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** అగ్ని ప్రమాద ఘటనలో సర్వం కోల్పోయి నిలువనా నీడలేని నిరాశ్రయులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు. మండలంలోని పతివాడ పంచాయతీ కాము నాయుడుపేట గ్రామం అగ్ని ప్రమాద బాధితులను జనసేన నాయకులతో కలిసి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి శుక్రవారం పరామర్శించారు. బాధితు కుటుంబాలను ఓదార్చి జరిగిన నష్టం వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు జనసేన పార్టీ తరఫున రూ. 90 వేలు భారీ నగదు తో పాటు 20 బియ్యం ప్యాకెట్లను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జనసేన పార్టీ నాయకులతో కలిసి ఆర్థిక సహాయాన్ని చేశారు. మొత్తం ఐదు కుటుంబాలకు గాను ఓ బాధిత కుటుంబం వివాహానకని దాచుకున్న సొమ్ము ఐదు లక్షల వరకు ఉండడంతో ఆ బాధిత కుటుంబానికి రూ. 50,000 నగదును అందించగా మిగిలిన కుటుంబాలకు రూ 40,000 నగదును అందజేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వారి స్థితిగతులు చూసి పూర్తిగా చలించి పోయారు. ఓ కుటుంబం లో ఉన్న ఓ మహిళ గుండె శస్త్ర చికిత్స జరిగి పూరిపాకలో తల దాచుకొని ఉండగా ఆమె దగ్గరికి వెళ్లి పరామర్శించి పొత్యంత ధైర్యాన్ని నింపారు. కాళీ బూడిదైన ఐదు కుటుంబాల బాధితులకు గృహ నిర్మాణాలకు ప్రభుత్వం తరఫున గ్రాంట్లు విడుదల అయ్యేలా కృషి చేస్తానని, అలాగే బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా ఏ సాయం చేయాలన్నా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటానంటూ హామీ ఇచ్చారు . ఎమ్మెల్యే తో కలిపి బాధిత కుటుంబాలను పరామర్శించిన వారిలో జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు మైలపల్లి సింహాచలం, సర్పంచ్ దేశెట్టి గణేష్, ఇజ్రోతు ఈశ్వరరావు, పైడి రాము, జమరాజు తదితరులు పాల్గొన్నారు.

## సముద్రంలో పరిశ్రమల వ్యర్థాల వలన కలిగే అనార్థాలపై ఎమ్మెల్యేకు ఫిర్యాదు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** తీర ప్రాంత మత్స్యకార సమస్యలను తెలుసుకునేందుకు విచ్చేసిన లోకం నాగ మాధవికి చింతపల్లి మత్స్యకారులు తీర ప్రాంతం లో ఉన్న పరిశ్రమల వలన ఆ పరిశ్రమల వ్యర్థాలు పైపులైన్ల ద్వారా సముద్రంలో కలవడం వలన కలిగే అనర్థాలపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి గంగపుత్రులు వివరించారు. పూసపాటిరేగ మండలంతో పాటు పక్కన ఉన్న శ్రీకాకుళం జిల్లా భీమవరం కు చెందిన పరిశ్రమల వ్యర్థాలు పైపులైన్ల ద్వారా చింతపల్లి సముద్రంలోనే కలుస్తున్నాయని ఫలితంగా మత్స్య సంపద జరిగిపోవడంతో పాటు ఆ వ్యర్థాల వలన చేపలు వేటాడే వారికి పక్షవాతం వంటి రోగాల భారీ నా పడుతున్నామంటూ ఎమ్మెల్యే వద్ద తమ గోడును గంగపుత్రులు వెల్లబోసుకున్నారు. తీవ్ర సమస్యగా మారిన వ్యర్థాలు వలన ప్రత్యేక చర్యలు తీసుకొని నివారణకు చొరవ చూపాలంటూ ఎమ్మెల్యే ముందు తమ ఆక్రందాన్ని వెళ్ళగక్కారు. ఈ విషయమై పీసీబీతో చర్చించి తగు చర్యలు తీసుకుంటానంటూ గంగపుత్రులకు హామీ ఇచ్చారు. అదేవిధంగా తీర ప్రాంతంలో ఉన్న మత్స్కార్లకు చేపల పొట్టు వ్యర్థాలు వలన ఎరువులుగా తయారు చేసే యూనిట్ను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి స్పష్టం చేశారు. అదేవిధంగా ఎండు చేపల నుంచి పౌడర్ ను తయారు చేసే విధంగా ప్రత్యేక యూనిట్ను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్లు మత్స్యకారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కోట్ల రఘు, బాల అప్పలరాజు, పతివాడ శ్రీనివాసరావు, తెదేపా నాయకులు మైలపల్లి సింహాచలం, తాత, ఈశ్వర రావు, సర్పంచ్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీలో డిక్లరేషన్ జగన్ ఎందుకివ్వరు: కిమిడి

**చీపురుపల్లి ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి దర్శనానికి దంపతులు కలిసి రారు, డిక్లరేషన్ కూడా ఇచ్చేందుకు జగన్మోహన్ రెడ్డి అంగీకరించరని, ఆలయ పవిత్రతను నాశనం చెయ్యడమే వైసీపీ నాయకుల అజెండా అని తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో



విమర్శించారు. కల్తీ నెయ్యితో ప్రసాదాలను కలుషితం, అన్న ప్రసాదంలో నాసిరకం బియ్యం వినియోగం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు. గోశాలపై వైసీపీ హయంలో జరిగిన తప్పిదాలు ఎక్కడ బహిర్గతం అవుతాయోనని ఇప్పటినుంచే రాద్ధాంతం చేస్తున్నారని, అసత్య ప్రచారాలు చేస్తూ వారి తప్పులను కప్పిపుచ్చుకునేందుకు రాజకీయం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. గోశాల లో 2021 నుంచి 2022 మధ్య పది నెలల వ్యవధిలో సుమారు 60 ఆవు, దూడలు మరణించినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని, నాసిరకం దాణా, మందులు పశువులకు సరఫరా చేశారని విమర్శించారు. గోశాల లో లేని ఆవులకోసం దాణాల టెండర్లు పిలిచి నిధులు మింగేశారని తెలిపారు. ఇవన్నీ విజిలెన్స్ నివేదికలో ఎక్కడ బయట పడతాయోనని ముందే బురద జల్లుతూ, తప్పుడు ప్రచారం చేస్తూ వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు.

## రైతులకు న్యాయమైన పరిహారం ఇవ్వాలి



**లక్కవరపుకోట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** పెందుర్తి నుంచి ఎస్ కోట వరకు 516.బి. జాతీయ రహదారికి సంబంధించి రోడ్డు పనుల్లో భూములు కోల్పోతున్న కొత్తవలస ఎస్.కోట రైతన్నలు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో శృంగవరపు కోట నియోజకవర్గం శాసన సభ్యులు కోళ్ల లలిత కుమారి అలాగే రికి ఎమ్మెల్సీ ఇందుకూరి రఘు రాజుకి శుక్రవారం వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ద రాజ్ రాంబాబుబైపాస్.భూభాదితపోరాట కమిటీ కన్వీనర్ మద్దిల రమణ పోరాట కమిటీ కో కన్వీనర్ గొంపా కృష్ణమూర్తి మాట్లాడుతూ బైపాస్ రోడ్డుఆవశ్యకతశృంగవరపుకోటకైతే అవసరం తేలేదు అయినప్పటికీ కాంట్రాక్టర్ల ప్రయోజనాల కోసం అలాగే కేంద్ర మంత్రుల భూముల పక్క నుంచి బైపాస్ రోడ్డు తీసుకెళ్లి వాళ్ళ యొక్క భూమికి రేటు పెంచడం కోసం పేద రైతుల పొట్ట కొట్టడం సరికాదు ప్రస్తుతం విశాఖ టు అరకువెళ్లే రోడ్డు ఏదైతే ఉందో ఆ రోడ్డు వెడల్పు చేస్తే సరిపోతుంది భూమి కూడాప్రభుత్వంకొనవలసిన అవసరం లేదు ప్రస్తుతం ఈ రోడ్డు 150 అడుగులు వెడల్పు ఉంది ఆక్రమణదారుల ప్రయోజనాల కోసం పేద రైతులను ఇబ్బంది పెట్టడం పొట్ట కొట్టడం సరికాదు అందుకని ఎస్ కోటలో ఇప్పుడు ఉన్న రోడ్డు వెడల్పు చేసుకుని ఆక్రమణతొలగించినట్లూ అయితేభూసేకరణ చేయకుండా రోడ్డు వెడల్పు సరిపోతుంది అన్నారు ప్రస్తుత మార్కెట్ విలువ కు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో విలువకు ఐదు నుంచిపదిరెట్లువేత్యాసంఉన్నందున ప్రైవేటు మార్కెట్ వ్యాల్యూ నీ పరిధిలోకి తీసుకొని 2013 భూ సేకరణచట్ట ప్రకారం పరిహారం ఇవ్వాలని బైపాస్ రోడ్డు వెళ్లే గ్రామాలు ఎస్ కోట కొత్తవలస ముఖ్య పట్టణాలకు అనుకొని ఉన్నందున భూములు ధరలు గజాలలోఅమ్మకాలుజరుగుతున్నందున భూములకు ఇచ్చే పరిహారం కూడా గజాలు చొప్పున నిర్ణయించి ఇప్పించాలని కోరుతూ న్నాము అని అన్నారు ఈ కార్యక్రమంలో సిహెచ్ ముత్యాలు ఎన్ స్వామి నాయుడు కే సూర్జం కె నాయుడు వి జైబాబు పి రమణ తదితరులు పాల్గొన్నారు.

## దళాయివలసలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:** దోమల వ్యాప్తి చెందకుండా లార్వాదశలోనే నిర్మూలించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి అన్నారు. మండల పరిధిలోని దళాయివలస గ్రామంలో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమమును నిర్వహించారు.ఈ సందర్భంగా మంచినీటి బావుల్లో చేపట్టిన క్లోరినేషన్ ను పరిశీలిం చారు.అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగుపరచడం జరుగుతుందన్నా రు. మంచినీటి బోరు బావులు రక్షిత మంచినీటి పథకాల సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా గ్రామపంచాయతీ కార్య దర్శులు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు,గ్రామ పంచాయతీ కార్యదర్శి చింతల వెంకటకురిమినాయుడు,తదితరు లు పాల్గొన్నారు.

## శారదా స్టీల్స్ కర్మాగారంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా మాక్ డ్రిల్



**కొత్తవలస. ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:** మండలంలోని కంటకాపల్లి పంచాయతీ పరిధిలో గల శారదా స్టీల్స్ అండ్ మెటల్స్ అలైస్ లిమిటెడ్ కర్మాగారంలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ లో ఎస్ ఎమ్ ఎల్ ఫైర్ టీము కొత్తవలస ఫైర్ టీం తో కలిసి మాకు డ్రిల్ నిర్వహించి కార్మికులు మరియు ఉద్యోగులకు జనరల్, ఆయిల్, గ్యాస్, ఎలక్ట్రికల్ మరియు మెటల్ ఫైర్ కంట్రోల్ మరియు నివారణ పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానిజిల్లా DFO బి వి ఎస్ రామ్ ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ సంవత్సరం 'యునైట్ టు ఇగ్నైట్, ఎ ఫైర్ సేఫ్ ఇండియా' అనే థీమ్‌తో నిర్వహించబడుతున్న జాతీయ అగ్నిమాపక సేవలు గురించి తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కొత్తవలస SFO ఎ. అశోక్ కుమార్, ప్రభాత్ మోహన్ (AVP-HR), శ్రీ సన్యాసి రావు (DGM-HR), శ్రీ సూర్య భాస్కర్ (సేఫ్టీ హెడ్), మరియు శ్రీ పద్మాకర్ (సీనియర్ మేనేజర్ ఫైర్ అండ్ సెక్యూరిటీ) తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బారు నిర్వహించిన ఎమ్మెల్యే కోళ్ల

**లక్కవరపుకోట, ఏప్రిల్ 18,మేజర్ న్యూస్:)** లక్కవరపుకోట మండల కేంద్రంలోగల టీడీపీ కార్యాలయములో ఎస్ కోట ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా రెవెన్యూ, హౌసింగ్, పింఛన్లు, రోడ్లు, కాలువలు, వంటి పలు అంశాలపై ప్రజల నుండి వచ్చిన వినతులను ఎమ్మెల్యే స్వీకరించారు చడం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజాదర్బార్లో వచ్చిన ప్రతి ఒక్క ఫిర్యాదును సంబంధిత అధికారులకు పంపించి, వాటిని త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ప్రజలకు తెలియజేశారు . ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో బాధ్యతగా వ్యవహరించాలని ఆమె సూచించడం జరిగింది.

## మస్కట్‌లో చిక్కుకున్న కార్మికులకు కేంద్ర మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు భరోసా



శ్రీకాకుళం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: జిల్లా నుండి ఉపాధి కోసం మస్కట్ వెళ్లిన కార్మికుల సమస్యపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ కింజారపు రామ్మోహన్ నాయుడు తక్షణమే స్పందించారు. మస్కట్‌లో కంపెనీ చేత పని లేకుండా, జీతభత్యాలు లేకుండా ఇబ్బందులు ఎదుర్కొంటున్న 9 మంది తెలుగు కార్మికులతో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం కార్యాలయం నుండి వీడియో కాల్ ద్వారా మాట్లాడి అక్కడి పరిస్థితులను గురించి అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు.కార్మికులు తమ సమస్యలను కేంద్ర మంత్రికి వివరించగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వారిని త్వరితగతిన స్వదేశానికి సురక్షితంగా తీసుకురావడానికి అవసరమైన చర్యలు చేపడుతామని వారికి హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. అలాగే కార్మికుల కుటుంబాలు ఏమాత్రం అధైర్య పడొద్దని, ప్రభుత్వం తరపున కార్మికులకి అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తామని మంత్రి స్పష్టం చేశారు.

## అతని నేత్రాలు సజీవం.



శ్రీకాకుళం, ఏప్రిల్ 18,మేజర్ న్యూస్

బలగ సాయినగర్ కాలనీకి చెందిన కామేశ్వరరావు 92 సంవత్సరాలు ఈ రోజు మృతి చెందారు. వారి నేత్రాలను దానం చేయాలని నిర్ణయించు కున్నారు కుమారుడు: సూర్యనారాయణ మూర్తి, కోడలు:నీలవేణి, నారాయణరావు . సతీష్ రెడ్ క్రాస్ ప్రతినిది రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు తెలియజేసారు. దాంతో మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి .సుజాత , నంది .ఉమ శంకర్ ల ద్వారా అతని కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారు. వారి మృతికి సంతాపం తెలియజేస్తూ దాత కుటుంబ సభ్యులను రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు,సెక్రటరీ %దీ%.మల్లేశ్వరరావు , ట్రెజరర్ దుర్గా శ్రీనివాస్ మరియు ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన,చైతన్యం ప్రజల్లో బాగా పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని అన్నారు.నేత్ర దానం చేయాలనుకునే వాళ్ళు 78426 99321 నంబరుకు కాల్ చేయాలని కోరారు

## నర్సీపట్నం మున్సిపాలిటీ టీడీపీ శ్రేణులకు టిడిపి సభ్యత్వ కార్డుల పంపిణీ

నర్సీపట్నం ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:



ఇటీవల సభ్యత్వం తీసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సభ్యత్వ కార్డులను కౌన్సిలర్ చింతకాయల రాజేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మాట్లాడుతూ "నాయకులు, కార్యకర్తలకు సభ్యత్వ కార్డులే అసలైన గుర్తింపు అని అధికారంతో సంబంధం లేకుండా ఎప్పుడూ ప్రజల కోసమే పనిచేసే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు.. మున్సిపాలిటీ వార్డు నేతలు, బూత్ కన్వీనర్లు ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ కార్డులు పంపిణీ చేయాలి అని తెలిపారు. అలాగే నర్సీపట్నం రూరల్ మండలాలకు కూడా త్వరలో సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడతాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, బూత్ కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్కెట్ వెల వెల - రాజుల చెరువు విల విల.

**- మార్కెట్ వ్యాపారాన్ని ఆదుకోండి.**

**- నాయకులకు అధికారులకు వ్యాపారుల విజ్ఞప్తి..**



నరసన్నపేట ఏప్రిల్ 18 మేజర్ న్యూస్: నరసన్నపేట మార్కెట్ వ్యాపారుల అత్యవసర సమావేశాన్ని స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ వ్యాపారుల కష్టాలు, మార్కెట్ స్థితి గతులపై సంఘ సభ్యులు చర్చించి వినతి పత్రం రూపంలో తీర్మానం చేసి అధికారులకు నాయకులకు అందించేందుకు నిర్ణయించారు. నరసన్నపేట కూరగాయల మార్కెట్ కు ఎన్నో ఏళ్ళ చరిత్ర గలదు గతంలో కూరగాయల వర్తుకులు మౌళిక సదుపాయాలు లేక ఎన్నో అవస్థలు పడేవారు వర్తకుల కష్టాలను పరిగణలోకి తీసుకొని పూర్వపు గ్రామపంచాయతీ అధ్యక్షులు పుచ్చల విశ్వేశ్వరావు వర్తకులకు శాశ్వత భవనం (విశ్వేశ్వరయ్య కూరగాయలు మార్కెట్) నిర్మాణం చేయించడం జరిగింది కానీ భవన నిర్మాణం వరుస క్రమంలో ఉండడం వలన వ్యాపార ఒడిదుడుకుల ప్రభావం వెనుక వరుసలో ఉండేవాళ్లపై పడటం వలన కూరగాయలు వర్తకులు కాలేజీ రోడ్డుకు ఒక్కొక్కరూ వెళ్లిపోవడం జరిగింది. వాటి ప్రభావం మార్కెట్ లో పూర్వం నుంచి వ్యాపారం చేస్తున్న కిరాణా, బట్టలు, స్టీల్, ఇత్తడి, బంగారం మొదలగు హోల్ సేల్, రిటైల్ వ్యాపారులపైన పడింది, బజారు లో వ్యాపారాలు జరుగక చాలా వ్యాపారాలు మెయిన్ రోడ్డు కు వెళ్లి పోయాయి, కొంత మంది అద్దె భవనాలలో అద్దెలు చెలించలేక వ్యాపారాలు మూసివేశారు (చాలా షాపులు ఖాళీ గా మిగిలిపోయాయి) వేరే దారిలేక మార్కెట్ ను నమ్ముకున్న వ్యాపారులు వ్యాపారాలు లేక చాలా అవస్థలుపడుతున్నారు. కాలేజీ రోడ్డు ఆవరణలో ఈ కూరగాయల దుకాణాలు పుట్టగొడుగుల్లా తయారవడం వలన మార్కెట్లో ఉండే హోల్ సేల్ వ్యాపారుల భారీ వాహనాలు నిలుపుదలకు చోటు లేకుండా పోయింది. రాజులు చెరువు ఆనుకొని ఉన్న ఈ కూరగాయల దుకాణ దారులు కుళ్ళిపోయిన కూరగాయలు, వ్యర్థాలు అన్ని చెరువులో పడివేయడం వలన రాజులు చెరువు కలుషితమైపోయింది, వ్యర్థాలతో రాజులు చెరువు నిండిపోతుంది, మురికికూపంలా మారిపోయి, చెరువు పూర్వరూపం కోల్పోయి వినియోగానికి పనికిరాక ఆక్రమణలు, అక్రమనిర్మాణాలు అదుపులేకుండా పోతుంది, రాజులు చెరువు గట్టు పై ఆక్రమణ నిర్మాణాలు క్రయ విక్రయాలు కూడా జరిపోతున్నాయి.

కావున వీటన్నిటిని పరిగణలోకి తీసుకొని మార్కెట్ లో శిధిలావస్థకు వచ్చిన విశ్వేశ్వరయ్య కూరగాయలు మార్కెట్ భవనాన్ని కూరగాయల వర్తకులకు అనుకూలంగా పునఃనిర్మాణం చేయించి, వర్తకుల, వినియోగదారుల వాహనాలు పార్కింగ్ సదుపాయం, సులభ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయించి మార్కెట్ కు పూర్వపు వైభవాన్ని తీసుకొచ్చి, రాజుల చెరువు ఆక్రమణలను అరికట్టి చెరువు శుభ్రపరిచి పట్టణాన్ని సుందరీకరణ చేస్తారని విజ్ఞప్తి చేస్తూ నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఈఓ పి. పి ద్రాక్షయానికి వినతిపత్రం అందించారు. నరసన్నపేట బజార్ వర్తకుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు ఈ తీర్మాన కాపీని నియోజకవర్గ శాసనసభ్యులు బగ్గు రమణమూర్తికు, మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి మంత్రి కింజరపు అచ్చన్నాయుడుకు లోక్సభ సభ్యులు, భారత పౌర విమానయాన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహననాయుడుకు అందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మార్కెట్కు పూర్వం తీసుకొచ్చేందుకు అధికారులు నేతలు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట కళింగ వైశ్య సంఘ ప్రముఖులు, వ్యాపారులు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు, మార్కెట్ వ్యాపార సంఘ ప్రతినిధులు,పాల్గొన్నారు

## బారువా తీరంలో అలివ్‌రిడ్లీ తాబేళ్ల సంబరం

### పర్యావరణ పరిరక్షణకు స్ఫూర్తినిచ్చే వేడుక బీచ్ ఫెస్టివల్ కు విస్తృత ఏర్పాట్లు

శ్రీకాకుళం/సోంపేట, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:శ్రీకాకుళం జిల్లాలోని సోంపేటలో సుందరమైన బారువా తీరం రేపు, ఏప్రిల్ 19న ఒక అద్భుతమైన వేడుకకు వేదిక కానుంది. శనివారం ఉదయం 5 గంటలకు ప్రారంభమయ్యే ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవం ప్రకృతి ప్రేమికులకు, పర్యావరణ కార్యకర్తలకు ఒక ప్రత్యేక అనుభూతిని పంచనుంది. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆలోచనతో రూపుదిద్దుకున్న ఈ కార్యక్రమాన్ని అటవీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు.అనే స్ఫూర్తిదాయకమైన నినాదంతో ఈ ఉత్సవం జరగనుంది. దీని ముఖ్య ఉద్దేశ్యం ప్రజల్లో ప్రకృతి పరిరక్షణ పట్ల అవగాహన కల్పించడం, ముఖ్యంగా అంతరించిపోతున్న ఒలివ్ రిడ్లీ తాబేళ్ల ప్రాముఖ్యతను తెలియజేయడం. ఈ ఉత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, భావితరాలకు మనం అందించే స్వచ్ఛమైన ప్రకృతి కోసం చేసే ప్రయత్నంలో ఒక ముఖ్యమైన అడుగు.ఉత్సవ కార్యక్రమాలు ఉదయం నుంచే సందడిగా మొదలు కానున్నాయి. ముఖ్యంగా, అలివ్ రిడ్లీ తాబేళ్ల పిల్లలను స్వయంగా సముద్రంలోకి విడిచే అపురూపమైన దృశ్యాన్ని తిలకించే అవకాశం అందరికీ లభించనుంది. ఈ చిన్నారి తాబేళు తమ సుదీర్ఘమైన సముద్ర ప్రయాణాన్ని ఎలా ప్రారంభిస్తాయో చూడటం ఒక మరపురాని అనుభవం.అంతేకాకుండా, తాబేళ్ల సంరక్షణ కోసం అటవీ శాఖ తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ ఒక ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు. ఈ ప్రదర్శన ద్వారా తాబేళ్ల జీవిత చక్రం, వాటికి ఎదుర వుతున్న సవాళ్లు, వాటిని రక్షించడానికి మనం చేయగలిగే పనులు వంటి విషయాలను ప్రజలు తెలుసుకోవచ్చు.ఉత్సవంలో భాగంగా కొన్ని వినోద భరితమైన కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశారు. అలాగే, సాహస క్రీడలను ఇష్టపడేవారి కోసం స్కూబా డైవింగ్ ప్రదర్శన ఏర్పాటు చేయనున్నారు, ఇది బారువా తీరంలోని జలచరాల అందాలను పరిచయం చేస్తుంది. ఈ కార్యక్రమాలన్నీ ఉదయం ఐదు గంటలకు మొదలై ఉదయం తొమ్మిది గంటల వరకు కొనసాగుతాయిఈ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ముందు చూపుతో ప్రారంభమైన ఈ అలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవం, ప్రకృతిని ప్రేమించే ప్రతి ఒక్కరినీ కదిలిస్తుంది.మొత్తానికి, బారువా బీచ్‌లో జరగనున్న ఈ ఒలివ్ రిడ్లీ తాబేలు ఉత్సవం కేవలం ఒక వినోద కార్యక్రమం మాత్రమే కాదు, ఇది ప్రకృతి పట్ల మన బాధ్యతను గుర్తుచేసే ఒక ముఖ్యమైన సందేశం

## గోవుల మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం: ఎమ్మెల్యే శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్

టీటీడీ గోవుల మరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారని ఎమ్మెల్యే గొండు శంకర్ ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు.ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీపై భూమన కరుణాకరరెడ్డి ప్రచారం చేయడాన్ని తప్పుపట్టారు. గతంలో 'అదో నల్లరాయి.. దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని గుర్తు చేశారు. అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని, కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గోశాలలో వంద ఆవులు చనిపోయినట్లు భూమాన చేసిన ఆరోపణలు అవాస్తవం అని, ఆవులు వృద్ధాప్యం, చూడి సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని, ఇవి గత ఐదేళ్ల గణాంకాలచూస్తే స్పష్టమవుతుందని వివరించారు. . జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశంతో రిజిష్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ ఛైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా అని ప్రశ్నించారు. కోవిడ్లో స్వామి వారి ప్రసాదాలను దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర అన్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణ చేస్తున్నారని, తప్పుడు ప్రచారం తగదన్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్యే గుర్రుమన్నారు. తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది

# ధరిత్రి దినోత్సవ చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి

- మాధవధారలోని కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో పోటీలు
- ఆదివారం ఉదయం 9 గంటలకు చిత్రలేఖనం పోటీలు ప్రారంభం
- డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరుగుతుంది.
- పివి ముకుందరావు , ఆర్ ఇ ఇ, ఎపి పిసిబి



విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:ధరిత్రి దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న చిత్రలేఖనం పోటీలు జయప్రదం చేయండి అని ఆంధ్ర ప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి రీజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి ముకుందరావు కోరారు. శుక్రవారం ఉదయం ఎపి కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం లో విలేకరులతో మాట్లాడారు. ఏప్రిల్ 20 వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు మాధవధార లోని తమ కార్యాలయంలో పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. 7 వ తరగతి లోపు వారు జూనియర్స్ గాను, ఇంటర్మీడియట్ లోపు వారు సీనియర్లు గా పరిగణిస్తామన్నారు. ఈ పోటీల్లో పాల్గొనె వారికి డ్రాయింగ్ షీట్ మాత్రమే ఇవ్వడం జరుగుతుందని, పెన్సిల్, ఎరైజర్, కలర్స్ విద్యార్థులు తెచ్చుకోవాలని కోరారు. పాల్గొన్న వారందరికీ సర్టిఫికెట్ లు, బహుమతులు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 2025 ధరిత్రీ దినోత్సవం యొక్క థీమ్ "మన శక్తి, మన గ్రహం". (అవర్ పవర్- అవర్ ప్లానెట్)ఈ థీమ్ మీద పోటీలు నిర్వహించడం జరుగుతోంది అన్నారు. అదనపు సమాచారం కోసం 8333849955కి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్ జి ఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం తదితరులు పాల్గొన్నారు

# "వాసుపల్లి" పిలుపుతో ఐక్యత చాటిన వార్డు ప్రెసిడెంట్లు



## రూ. 40,000 లు ఆర్థిక సాయం అందజేత.. పోతుస్వామి కుటుంబానికి అండగా నిలిచిన దక్షిణ వైసీపీ శ్రేణులు

విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుమేరకు దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులందరూ ఐక్యతతో నొల్లు పోతు స్వామి కుటుంబానికి రూ. 40,000 లు ఆర్థిక సాయం అందించారు. ఈ మేరకు ఆశీలమెట్ట కార్యాలయంలో శుక్రవారం వాసుపల్లి గణేష్ కుమార్ చేతుల మీదుగా పోతుస్వామి భార్య, కుమారుడు నొల్లు యల్లయమ్మ, నొల్లుచంటి కి నగదును అందజేశారు. ఇటీవల అకాల మృతి చెందిన 37వ వార్డు వైసిపి సీనియర్ నాయకుడు నొల్లు పోతు స్వామి కుటుంబానికి సొంత నిధులతో వాసుపల్లి సాయం అందించారు. అలాగే దక్షిణ వైసీపీ శ్రేణులు కూడా ఐక్యతతో ముందుకు రావాలని ఇచ్చిన పిలుపుమేరకు మరొకసారి ఆర్థిక సాయం చేశారు. ముందుగా వాసుపల్లి కి దక్షిణ వైసిపి వార్డు అధ్యక్షులు శాలువ కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ కలిసి ఉంటే ఎంత కష్టమైనా ఎదుర్కోవచ్చును అన్నారు. పార్టీ కష్టకాలంలో అంతా కలిసి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. తన మాటను మన్నించి సాయం అందించడానికి ముందుకు వచ్చిన వైసీపీ శ్రేణులు అందరికీ వాసుపల్లి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీకి పూర్వవైభవం తీసుకు రావాలన్నారు. మనతోపాటు పార్టీ కోసం అహర్నిశలు కృషిచేసిన 37వ వార్డు వైసిపి అధ్యక్షుడు నొల్లు పోతుస్వామి (పోతురాజు) మృతి ఆ కుటుంబానికే కాదు పార్టీ కి కూడా తీరని లోటు అన్నారు. వైసీపీ బ్లడ్ నర నరాల్లో నింపుకున్న అటువంటికార్యకర్తలకు నాయకులకు అండగా ఉండడం మన బాధ్యత అని అన్నారు. అనంతరం వైసిపి వార్డు నాయకులు మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు, వైసిపి నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడూ అండగా ఉండే వాసుపల్లి గణేష్ కుమార్ ఇచ్చిన పిలుపుకు తామంత సహకారం ఇచ్చామన్నారు. భవిష్యత్తులో కూడా వాసుపల్లి గణేష్ కుమార్ ని ఇప్పటికే ఆదరిస్తున్న ప్రజల ఆశీస్సులతో వైసీపీ నీ అధికారంలో తీసుకువస్తామని ముక్తకంఠంతో వెల్లడించారు. కార్యక్రమంలో 27వ వార్డ్ అధ్యక్షులు సర్వేశ్వరరెడ్డి,29వ వార్డ్ అధ్యక్షులు పీతల వాసు, 30వ వార్డ్ అధ్యక్షులు దశమంతలు మాణిక్యాలరావు, 31వ వార్డ్ మరియు సౌత్ ఆర్.టి.ఐ అధ్యక్షులు దొడ్డి బాపుఆనంద్, 32వ వార్డ్ అధ్యక్షులు రాజా రెడ్డి,33వ వార్డ్ అధ్యక్షులు ముత్తాబతుల రమేష్,34వ వార్డ్ అధ్యక్షులు తోట పద్మావతి, 35వ అధ్యక్షులు ఆలుపన కనకరెడ్డి,37వ వార్డ్ ఆకుల ఏసు, 38వ వార్డ్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు సనపల భరత్, 39 వ వార్డ్ మరియు సౌత్ బూత్ కమిటి అధ్యక్షులు ముజీబ్ ఖాన్, 41 వ వార్డ్ అధ్యక్షులు కోడిగుడ్ల శ్రీధర్ పూర్ణిమ,42 వ వార్డ్ అధ్యక్షులు భీశెట్టి ప్రసాద్, ఎర్రినమ్మ తల్లి గుడి ఛైర్మన్ లంక రమణ సౌత్ కల్చరల్ వింగ్ అధ్యక్షులు సూర్య నాయుడు, చంద్ర మౌళి, అజయ్, వాసుపల్లి రాజు, రామరాజు, చింతకాయల వాసు, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరి ప్రయోజనం కోసం అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ?




అరకులోయ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: ఎవరి ప్రయోజనం కోసం అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తారని ఆదివాసీ గిరిజన సంఘం కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించింది.వేలది మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ కాఫీ ఉత్పత్తి చేస్తున్న గిరిజన ప్రాంతంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేయకుండా, మైదాన ప్రాంతంలో కాఫీ పరిశ్రమను ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించడం విడ్డూరంగా ఉందని ఆదివాసీ గిరిజన సంఘం పేర్కొంది. ఈ సందర్భంగా స్థానిక ఆదివాసీ గిరిజన సంఘం భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్,ఆ సంఘం మండల శాఖ నాయకులు జి.చిన్న బాబు,కిల్లో.జగన్నాథం మాట్లాడారు.అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఆర్గానిక్ కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు ప్రభుత్వం తీరని అన్యాయం చేయడమే అవుతుందని వారు చెప్పారు. లక్షలాదిమంది గిరిజన రైతులు రెండు లక్షల ఎకరాల్లో 15 వేల మెట్రిక్ టన్నుల ఆర్గానిక్ కాఫీని ఉత్పత్తి చేస్తున్నారని,కూటమి ప్రభుత్వం దీన్ని దృష్టిలో పెట్టుకుని పాడేరు ఐటీడీఏ పరిధిలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.గిరిజన కాఫీ రైతుల సంక్షేమాన్ని కాంక్షించి ఏజెన్సీలో కాఫీ పరిశ్రమను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని వారు కోరారు.తమ విన్నపాన్ని పరిగణనలోకి తీసుకోకుండా అనకాపల్లి జిల్లాలో కాఫీ పరిశ్రమ ఏర్పాటు చేసేందుకు మొగ్గు చూపితే సహించేది లేదని వారు హెచ్చరించారు. మైదాన ప్రాంతంలో కాఫీ పరిశ్రమ ఏర్పాటును అడ్డుకోవడానికి వెనుకాడేది లేదన్నారు.ఆర్గానిక్ కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతాంగానికి బకాయి పడ్డ అరవై కోట్ల రూపాయలను వెంటనే మంజూరు చేయాలని, అదేవిధంగా కాఫీ తోటల నిర్వహణకు సంబంధించిన ప్రోత్సాహక నిధులు విడుదల చేయాలని,ప్రమాదానికి గురయ్యే కాఫీ రైతులకు భీమా పథకం సౌకర్యం వర్తింపజేయాలని పొద్దు. బాలదేవ్,జి.చిన్నబాబు, కిల్లో. జగన్నాథం డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం కార్యనిర్వాహక సభ్యుడు కిల్లో.డొంబు పాల్గొన్నారు

# ప్రజలు క్షేమం కోసం ప్రత్యేక ప్రార్థనలు




విశాఖపట్నం, ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:విశాఖ మహానగరం లో ప్రతి సంవత్సరము చేస్తున్న విధంగానే ప్రముఖ దైవజనులు పి జె స్టీఫెన్ పాల్ గారి ఎల్ సి ఆర్ సి చర్చి ఆధ్వర్యంలో ఈ సంవత్సరము కూడా గుడ్ ఫ్రైడే ప్రార్థనలు ఘనంగా జరిగాయి. యేసుక్రీస్తు సిలువలో సమస్త మానవాళి పాపముల కొరకు చేసిన త్యాగం, యాగం గురించినటువంటి సువార్తను మరియు దేవుడు ప్రేమైయున్నాడు మరియు ఆ ప్రేమను సిలువలో యేసు క్రీస్తు ఎలా చూపించాడో దానిని వివరించే ప్రత్యేక సందేశాన్ని పి జె స్టీఫెన్ పాల్ గారు మరియు షైలా పాల్ గారు అందించి, పాల్గొన్న ప్రతి ఒక్కరి నిమిత్తము ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ప్రార్థన సభ లో ప్రముఖ వైద్యులు, నాయకులు, పోలీస్ అధికారులు లతో పాటు వేలాది గా ప్రజలు పాల్గొన్నారు.

## ఎల్ వి ప్రసాద్ లో లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ పై అవగాహన



ఆరిలోవ,ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ కంటి సంబంధిత వ్యాధులను నివారించేందుకు ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి వైద్యులు ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. దీనిలో భాగంగా లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ గురించి వాటి ఉపయోగాల గురించి ఎల్వి ప్రసాద్ ఆసుపత్రి నేత్ర వైద్యురాలు డాక్టర్ మరియా బషీర్ వివరించారు.లేజర్ రిఫ్రాక్టీవ్ అనేది లేజర్ సోర్స్ ను ఉపయోగించి కళ్ళల్లోని కార్నియా వొంపును సరిదిద్దడం ద్వారా రోగికి కళ్ళద్దాల అవసరం లేకుండా సహాయపడే ప్రక్రియ అని తెలిపారు.ఈ శస్త్రచి కిత్సను సాధారణంగా మైయోపియా (హ్రస్వ దృష్టి), హైపర్ మెట్రోపియా (దూర దృష్టి లోపం), ఆస్టిగ్మాటిజం (వక్రదృష్టి)లను సరిచేయడానికి చేయబడుతుందన్నారు. రోగులలో ఈ చికిత్స సురక్షితమైనదిగానూ, ప్రభావవంతమైనదిగానూ ఉపయోగపడుతుందన్నారు.లేజర్ రిఫ్రాక్టివ్ సర్జరీ ద్వారా కళ్ళద్దాలు లేకుండా డ్రైవింగ్ చేయగలిగేంత స్పష్టంగా చూడగలిగే దృష్టిని పొందడం, అద్దాలపై ఆధారపడటాన్ని తగ్గించడం, చూపును త్వరిత గతిలో తిరిగి పొందడం వంటి ప్రయోజనాలు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు.

# సిర్లి పోతన్న ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**పార్వతీపురం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్** : సద్గురు అనుగ్రహం తో మన స్థానిక దుర్గ చెట్టు ప్రాంగణం లోకొన్ని వందల సంవత్సరాలనుండిపార్వతీపురం పట్టణం తో పాటు చుట్టు పక్కల అనేక గ్రామాల భక్తుల పూజలుఅందుకుంటున్న శ్రీ సిర్లి పోతన్న గుడి పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నందువల్లమన సర్వమంగళ పీఠం బ్రహ్మశ్రీ మురపాక కాళిదాసు శర్మ ఆధ్వర్యంలోభక్తులు సహాయ సహకారములు తోదేవాలయపునరనిర్మాణం చేయుటకు ఎల్లమ్మ సిర్లి పోతన్న వంశస్థుల అనుమతితో 18వ తేది శుక్రవారం ఉదయం 7:29లకుసిర్లి పోతన్న మండపం నిర్మాణం పనులు ప్రారంభించడమైనది. ఎట్ట కేలకు అంతా అమ్మ దయవలన సిర్లి పోలమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన రాయి వేశారు. శ్రీ మురపాక కాళిదాసు చేయి పడితే చాలు అమ్మవారి పనులు సెర వేగంగా ముందుకు సాగుతాయి. స్వామి చేయి చల్లదనం తో వేదమాంత్రాలతో శంకుస్థాపన ముహూర్తం రాయి ని వేశారు. ఎన్నో ఏళ్ళు గా సిర్లి పోతన్నకు గూడు కరువైంది. ఎట్ట కేలకు నిర్మాణం జరగడంతో భక్తులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమం లో సిర్లి పోతన్న పూజారులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## భీమిలి రోమన్ క్యాథలిక్ సంఘ ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు



భీమునిపట్నం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : భీమిలి రోమన్ క్యాథలిక్ సంఘం ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. లోక రక్షకుడు ఏసు క్రీస్తు 2025 సంవత్సరాల క్రితం మానవాళి పాపాల నుండి రక్షణ కొరకై మానవ అవతారంలో ఈ లోకానికి అవతరించి మానవ పాప బారాలను తనపై మోసుకొని క్రీస్తు శిలువ శ్రీనుల పాట్లు ఈ శుభ శుక్రవారం సందర్భంగా భీమిలి ఆర్. సి. ఏం. చర్చ్ ఫాదర్ రెవ. పా. వై. అల్ఫోన్స్ మరియు మర కన్యలు, సంఘస్తులు మరియు భక్తులు తదితర ప్రాంతాల నుండి వచ్చి శిలువ మార్గంలో క్రీస్తు శ్రీనులు పాట్లు దృశ్యాలు ప్రతిక్షణంగా ప్రజలకు అవగాహన కొరకు భక్తిశ్రద్దలతో భీమిలి పురవీధుల్లో ప్రదక్షణ ద్వారా నిర్వహించారు.

# ఉపాధి కూలీలకు బకాయిలు వెంటనే చెల్లించాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు లోకనాధం డిమాండ్

నక్కపల్లి: నక్కపల్లి మండలంలో ఉపాధి కూలీలకు పెండింగ్ లో ఉన్న నాలుగు కోట్లు రూపాయలు, జిల్లా లో ఉన్న ఎనభై కోట్లు రూపాయలు ఉన్న బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం నక్కపల్లి మండలం సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె లోకనాధం, సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్ లతో కలిసి డి ఎల్ పురం, తమ్మాయిపేట లో జరుగుతున్న ఉపాధి పనులు వద్ద కు వెళ్లి కూలీలతో మాట్లాడారు ఈ సందర్భంగా కె.లోకనాధం మాట్లాడుతూ వారాలు తరబడి కూలీలకు బకాయి లు చెల్లించకపోతే కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు ఒకవైపు పెరిగిన ధరలు,మరో వైపు కూలీ సకాలంలో చెల్లించకపోతే మట్టి మనుషులు కూలీలు ఎలా బ్రతకాలి, ప్రభుత్వానికి కనీసం జాలి,దయ కాని కారం కూడా లేకుండా ఉన్నారు నెలల తరబడి బకాయిలు పెట్టి కూలీల కుటుంబాలను ను పస్తులతో ఉంచుతున్నారు, చేసిన పని కి పదిహేను రోజుల్లో గా వేతనాలు చెల్లించాలని



చట్టం ఉన్నా దాన్ని అమలు చేయకుండా చట్టాన్ని ఉల్లంఘించి కూలీలకడుపు మాడ్చుతున్నారు, ఎం , ఎమ్మెల్యేలుకు, ఐఎఎస్, ఐపిఎస్,ఇతర అధికారులకు నెల మొదటి రోజే వేతనాలు పొందుతున్నారని అన్నారు. కూలీలు మనుషులు కాదా, వారి కి కుటుంబాలు ఉండవ వారు బ్రతకాల్సిన అవశరం లేదా అని ప్రశ్నించారు.వెంటనే బకాయి వేతనాలు చెల్లించకపోతే ఎం పి డి ఓ కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలోకిల్లాడ రామకృష్ణ బొబ్బిలి, దేవుడు ,రమణ,, బాబ్జీ, చిరంజీవి, తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## కంచర్ల తనయుడు పార్థు బాబు జన్మదినోత్సవ వేడుకలు - ఘనంగా ప్రారంభం!



విశాఖపట్నంఏప్రిల్ 18, మేజర్ న్యూస్:

కళలతో మమేకమైన మన విశాఖపట్నంలో మధురమైన సాయంత్రాన్ని మరింత మధురతరం చేసిన వేడుకలు ఇవి. ఉపకార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ప్రముఖులు కంచర్ల అచ్యుతరావు గారి తనయుడు పార్థు బాబు జన్మదినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారుఅల్లూరి విజ్ఞాన కేంద్రం ఈ వేడుకలకు వేదికగా మారింది. సాంస్కృతిక శోభను చాటేలా, ఆకట్టుకునే విభిన్న కార్యక్రమాలతో ముస్తాబు చేసిన ఈ కార్యక్రమం, విశాఖలో కొత్త ఒరవడిని సృష్టించిందిఈ వేడుకల్లో ప్రత్యేకంగా, సామాజిక బాధ్యతను ప్రతిబింబించేలా పర్యావరణాన్ని కాపాడదలచిన వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం మరొక ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కళాభోజ సంస్థ తమ కళాప్రేమాన్ని, సామాజిక స్పృహను ఒకే వేదికపై సమన్వయం చేస్తూ ఈ వేడుకను మధురమైన స్మృతిగా మార్చింది.

## రూ.3 లక్షలు విలువచేసే 60 కేజీల గంజాయి పట్టుకున్న రూరల్ పోలీసులు

### వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీనివాసరావు



నర్సీపట్నం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : అల్లూరి జిల్లా ఏజెన్సీ ప్రాంతం నుండి తమిళనాడుకు అక్రమంగా రవాణా చేస్తున్న సుమారు రూ.3 లక్షల విలువ చేసే 60 కిలోల గంజాయిని నర్సీపట్నం రూరల్ పోలీసులు మండలంలోని గబ్బాడ వద్ద పట్టుకుని ఆరుగురిని అరెస్టు చేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు నర్సీపట్నం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. శుక్రవారం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ , ఎస్సై పి రాజారావు సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేపట్టారన్నారు. బైక్ మీద ఇద్దరు వ్యక్తులు వస్తూ, పోలీసులను చూసి కొంత దూరంలో ఆపారని, తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూర్ నుండి వచ్చిన ఐదుగురు స్మగ్లర్లకు గంజాయిని ఇస్తుండగా, రెడ్ హ్యాండెడ్ గా ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. టీవీ అట్ట పెట్టెలలో గంజాయి నింపి పల్సర్ బైక్ పై తీసుకువస్తుండగా తనిఖీలో భాగంగా పోలీసులను చూసి . బైకు దూరంగా ఆపడంతో అనుమానంతో చెక్ చేయగా అట్టపెట్టెల్లో గంజాయి ఉన్నట్టు గుర్తించారు.. బైక్ మీద వచ్చిన వారిలో ఒక వ్యక్తి పరారైనట్లు ఆయన తెలిపారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన మహిళ ఒరిస్సా పరిసర ప్రాంతాలలో గంజాయిని కొని తమిళనాడు రాష్ట్రం పట్టుకుని వెళ్లి గంజాయిని చిన్నచిన్న పొట్లాలుగా చేసి ప్యాకెట్ రూ.200 చొప్పున గంజాయి తాగే వాళ్లకు అమ్ముతుందన్నారు. ఒరిస్సా సరిహద్దు చింతపల్లి మండలం రాళ్లగడ్డ గ్రామానికి చెందిన గంజాయి వ్యాపారి గంజాయిని రాళ్లగడ్డలో పండించి విక్రయిస్తుంటాడని, ఇతనిపై పాండిచ్చేరిలో ఒక గంజాయి కేసు కూడా ఉన్నదన్నారు. ఈ నేపథ్యంలో తమిళనాడు మహిళా స్మగ్లర్ కు 60 కిలోల గంజాయిని అమ్మాడని తెలిపారు. ఈ క్రమంలో గంజాయిని అప్పగించడానికి మైదాన ప్రాంతమైన గబ్బాడ ను ఎంచుకున్నారని, అక్కడకు గంజాయిని తెచ్చి అప్పగిస్తుండగా రూరల్ సీఐ రేవతమ్మ, ఎస్సై రాజారావు ఆధ్వర్యంలో సిబ్బంది వారిని అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి ఒక పల్సర్ బైక్, 6మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. అరెస్ట్ అయిన వారిలో తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఒక మహిళా స్మగ్లర్, రాళ్లగడ్డకు చెందిన గంజాయి వ్యాపారి, తమిళనాడు రాష్ట్రంకు చెందిన సాధన కర్రప్ప స్వామి, సంజయ్ పిళ్లై రాజ్ , దేవ సాంబాబు, సూర్య కుమార్ సెల్వం, ఉన్నారు. వీరందరినీ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరుస్తామన్నారు. కాగా ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ పోలీస్ సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు. గంజాయి పండించినా, రవాణా చేసినా, అమ్మినా, కలిగి ఉన్నా, గంజాయి సేవించినా చట్టరీత్యా నేరమని, అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం రూరల్ సీఐ ఎల్ రేవతమ్మ, ఎస్సై పి రాజారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు అవంతి కళాశాలలో పారిశ్రామిక సంస్థల హెచ్.ఆర్ ల సదస్సు

భీమునిపట్నం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్ : వివిధ పరిశ్రమల హెచ్.ఆర్ లతో అన్లాకింగ్ ద ఫ్యూచర్ విత్ ఐటీ కెరీర్స్ కార్యక్రమమును శనివారం అనగా 19 ఏప్రిల్ 2025 న అవంతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ( అటానమస్ ) తగరపువలస క్యాంపస్‌లో నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వివిధ పరిశ్రమల హెచ్.ఆర్ లు అయిన ఆర్.ఎల్. నారాయణ, కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్, లొకేషన్ హెడ్, డబ్ల్యూ.ఎన్.ఎస్, విశాఖపట్నం వారు ( ఎస్సెన్షియల్ స్కిల్స్ ఫర్ ఆస్పిరెంట్ ఆఫ్ ఐటీ అండ్ ఐటీన్ ) అనే అంశం పైన వివరిస్తారు. కోడి సుని, అసోసియేట్ డైరెక్టర్ – కస్టమర్ సక్సెస్ పార్ట్నర్ ఎంగేజ్మెంట్ అండ్ ప్రీ సేల్స్, అమజుర్ టెక్నాలజీస్ విశాఖపట్నం, వాసు సింగంపల్లి అసోసియేట్ ప్రాక్టీస్ లీడ్, మౌరిటెక్ విశాఖపట్నం వారు ( కోడ్ యువర్ ఫ్యూచర్ సక్సెస్ ఎస్సెన్షియల్ స్కిల్స్ ఫర్ ఆస్పిరింగ్ సాఫ్ట్వేర్ ) పైన మరియు చిరంజీవి అంబారగొండ, ఫౌండర్ అండ్ కోచ్ మేధా లాంగ్వేజ్ థియేటర్, హైదరాబాద్ వారు ( కార్పొరేట్ కమ్యూనికేటివ్ ఇంగ్లీష్ ) అనే అంశాల పైన మాట్లాడుతూ, ఉద్యోగాలకు తగిన విధంగా విద్యార్థులను సిద్ధంగా తయారుకావాలని, అలాగే మారుతున్న పరిస్థితులనుగుణంగా ఆధునిక సాంకేతిక నైపుణ్యాలు పై దృష్టి పెట్టి ఉద్యోగ అవకాశములు పొందగలరని విద్యార్థులకు ఈ సదస్సులో వివరిస్తారు. ఈ సదస్సుకు అవంతి విద్యాసంస్థల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అధ్యక్షత వహిస్తారు.

## బాకా లో స్వచ్ఛభారత్



నక్కపల్లి:భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు నక్కపల్లి మండలం రేబాక గ్రామంలో శ్రీ గూడుపమ్మ తల్లి ద్వాదశ అమ్మవార్ల శక్తిపీఠం గుడి ప్రాంగణంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం శు క్రవారం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కేంద్ర ప్రభుత్వ పథకాల పైవివరించారు. గ్రామంలో పర్యటించి గ్రామ ప్రజల సమస్యలపై చర్చించారు. గ్రామ ప్రజలు ముఖ్యంగా వీధి రోడ్లు కాలువలు డ్రైనేజ్ అవసరమని వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాన్ని బిజెపి నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ బిజెపి అధ్యక్షులు సేనాపతి విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పోలినాటి నానాజీ ,పూర్వ జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఈగల వెంకటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు గట్టెం నానాజీ, మండల షెడ్యూల్ కులాల అధ్యక్షులు బంగారు శివ, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లబడిన అరకులోయ

అరకులోయ, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:

గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ప్రముఖ పర్యాటక కేంద్రం అందచందాల అరకులోయ చల్లబడింది. ఎండ,వేడిమి,ఉక్కపోతతో అల్లాడిపోతున్న ప్రజలు ఈ చల్లదనంలో సేద తీరుతున్నారు.మైదాన ప్రాంతాన్ని తలపించే మండుటెండల కారణంగా అగ్నిగోళంగా మారిన అరకు లోయ అడపాదడపా కురుస్తున్న భారీ వర్షాలతో చల్లదనంగా మారింది.దీంతో ఓ పక్క పర్యాటకులు,మరోపక్క స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.అరకులోయ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది.గంటకు పైగా ఏకధాటిగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి రహదారుల పై నుంచి వరద నీరు ప్రవహించింది.పల్లపు ప్రాంతాలు జలమయం కాగా, మురుగు కాలువలు వరదనీటితో నిండి పోయాయి. జడ్పీ కాలనీ పరిసరాల్లోని ఇళ్ల ముంగిట డ్రైనేజీలలో మురుగునీరు నిల్వ ఉండి పోవడంతో పలు కుటుంబాలు అనేక ఇబ్బందులకు లోనయ్యారు.ఆకాశం మేఘావృతమై ఉరుములు, మెరుపులు,ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడడంతో ఈ ప్రాంతవాసులు భయాందోళనకు గురయ్యారు.

### పండగలలో అసభ్యంగా డాన్సులు

## వేయిస్తే కేసులు నమోదు చేయరా..



నర్సీపట్నం ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ : సోషల్ మీడియాలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులను అవమానించాలనుకుంటే అది తిరిగి మీ అరెస్టులకు దారితీస్తుందని టీడీపీ నాయకుడు ధనిమిరెడ్డి మధు హెచ్చరించారు. ఇటీవల జరిగిన పండుగల సందర్భంగా చామంతిపురం, గురందొరపాలెం సర్పంచులు అసభ్యంగా డాన్సులు చేశారని, కేసులు న మోదు చేయడం వెనుక స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉన్నారని మాజీ ఎమ్మె ల్యే గణేష్ చేసిన ఆరోపణలను టీడీపీ నేతలు ఖండించారు.ఈ సందర్భంగా ధనిమిరెడ్డి మధు మాట్లాడుతూ, అసభ్యంగా డాన్సులు చేస్తే, చూసి కేసులు పెట్టేఅంత తీరిక స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారికి లేదు అన్నారు. ఈ వీడియోలను వైసీపీ మద్దతుదారుడు చిటికెల దుర్గాప్రసాద్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో పోస్టు చేసి, టీడీపీ నాయకులు చేశారని తప్పుడు క్యాప్షన్ పెట్టాడని తెలిపారు. దాన్ని చూసిన పోలీసు ఉన్నతాధికారులు అసభ్యంగా డాన్సులు చేసిన వారిని గుర్తించి, వారిపై కేసులు నమోదు చేశారని పేర్కొన్నారు. పోలీసులు అనుమతిచ్చి కేసులు ఎలా పెడతారంటూ గణేష్ ప్ర శ్నించడం, ఆయన అవివేకానికి నిదర్శనమని ధనిమిరెడ్డి మధు విమ ర్శించారు. అసభ్యంగా డాన్సులు వేయిస్తే కేసులు పెడతారని అన్నారు,ఈ సమావేశంలో టీడీపీ పార్టీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ జీసస్ ర్యాలీ జయప్రదం చేయండి.

## క్రైస్తవ సంఘాల ఐక్యవేదిక పిలుపు



నర్సీపట్నం ఏప్రిల్ 18 మేజర్ న్యూస్: నర్సీపట్నంలో క్రైస్తవ సంఘాలు పెద్దలు శనివారం తలపెట్టిన రన్ ఫర్ జీసస్ ర్యాలీ శనివారము ఉదయం 7 గంటలకునర్సీపట్నం సిబిఎం. కాంపౌండ్ నుండి స్టేట్ బ్యాంక్ సెంటర్ కు భారీ ర్యాలీ జరుగుతుందని అందరూ ఐక్యతతో పాల్గొని జయప్రదం చేయాలని రన్ ఫర్ జీసస్ ర్యాలీ ఐక్యవేదిక పెద్దలు బిషప్ కే జీవన్ రాయ్ పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులు బ్రదర్ ఎం కృపారావు. డా.పి బెంజిమెన్. రేవ, సిహెచ్. యోహాను బ్రదర్. యస్. ఆర్. నవీన్ కుమార్ బ్రదర్. పిల్లి దేవానంద్ బ్రదర్. శివలంక కెనడీ బ్రదర్. కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీ ఘనంగా నిర్వహిస్తున్నారని తెలిపారు . ఈ ర్యాలీలో క్రైస్తవ సంఘాలు దైవ సేవకులు పెద్దలు అన్ని సంఘాల విశ్వాసులు సహాయ సహకారాలతో జరుగుతుందని తెలిపారు.

### ఒకటో తరగతి ప్రవేశాలకు

# ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలి.

### - డీఈఓ అప్పారావు నాయుడు.



అనకాపల్లి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: విద్యా హక్కు చట్టం ప్రకారం అనకాపల్లి జిల్లాలో అన్ని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలో ఒకటో తరగతిలో ప్రవేశాలకు గాను ఈనెల 19 నుంచి 26వ తేదీలోగా ఆన్లైన్ లో వివరాలు నమోదు చేసుకోవాలని, ఏప్రిల్ 28 నుండి మే 15 వరకు ప్రవేశాలు జరుగుతాయని కమీషనర్ అఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వెబ్ సైట్ తో పాటు గ్రామ, వార్డు సచివాలయాలు, మండల వనరుల కేంద్రాల ద్వారా కుడా ఆన్లైన్ నమోదు చేసుకోవచ్చని జిల్లా పాఠశాల విద్యాశాఖాధికారి, అనకాపల్లి గిడ్డి అప్పారావు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మరిన్ని వివరాలకు 18004258599, 9550787454 నంబర్లకు సంప్రదించాలని సూచించారు.

### జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

# వాహనదారులపై స్పెషల్ డ్రైవ్

కశింకోట ఏప్రిల్ 18, మేజర్ న్యూస్‌బీ

వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ టు హింసినాహ గురువారం రాత్రి మండలంలోని అచ్చర్ల రోడ్డులో, నర్సింగపల్లి జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులతో మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. అలాగే రోడ్డు భద్రత నియమాలు పాటించాలన్నారు. ఈ నియమాలను పాటించకపోతే కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి, మద్యం అక్రమ రవణాలకు పాల్పడితే జైలుకెళ్ళవలసి వస్తదని వాహనదారులను హెచ్చరించారు. వాహనదారులు హెల్మెట్లు, స్వీట్ బెల్టులు ధరించి వాహనాలను నడపలన్నారు. తనిఖీలలో భాగంగా మద్యం తాగి వాహనాలను నడుపుతున్న 11 మందిపై కేసు నమోదు చేశామని కసింకోట సిఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు, ఈ కార్యక్రమంలో సిఐ అల్లు స్వామినాయుడు, ఎస్సై పి. మనోజ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# వసూళ్లు ఆకాశంలో..వసతులు పాతాళంలో..

పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 18:

పాతపట్నం మేజర్ పంచాయతీకి అనేక విధాలుగా ఆదాయం వస్తున్నా అందుకు తగినట్లుగా ప్రజలకు వసతులు కల్పించడం లేదు అని అందుకు కనిపిస్తున్న అనేక ఈ సమస్యలే ఒక ఉదాహరణ గా భావించవచ్చును అని మరి ఆ ప్రజాధనం ప్రయాణ మె టు అని పంచాయతీ కేంద్రంలో అనేక విధులు పరిశీలించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజ సేవకుడు బి నారాయణమూర్తి ప్రశ్నించారు పాతపట్నం మేజర్ పంచాయతీ కేంద్రం మరియు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రమైనటువంటి ఈ పంచాయతీకి వ్యాపారస్తుల నుండి ప్రజల నుండి అనేక విధాలుగా పన్నుల రూపంలో ను మరియు ప్రభుత్వాల నుండి అనేక విధాలుగా నిధులు వస్తున్నప్పటికీ కూడా అదే స్థాయిలో పంచాయితీ అధికారులు ప్రజలకు వసతులు కల్పించడం లేదు అని అన్నారు పంచాయతీ కేంద్రంలో అనేక వీధులలో ఉన్న మురికి నీరు కాలువలు చెత్త మరియు వ్యర్థాలతో నిండిపోయి ఉండటం వలన మురికి నీరు రోడ్లపైకి వచ్చి నిలువ ఉండడం వలన భయంకరమైన దుర్వాసనతో పాటు దోమలు కూడా పెరిగిపోవడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు,అనారోగ్యాలకు గుర్తున్నారని ఇదే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి కనీసం మురికి నీరు కాలువల్లో ఉన్న చెత్తను తొలగించి బ్లీచింగ్ పౌడర్ లాంటివి వెయ్యమని కోరిన కనీసం వారు పట్టించుకోవడంలేదని అసహనం వ్యక్తం చేస్తూ అది వారి



బాధ్యతరాహిత్యానికి ఒక నిదర్శనముగా భావించవచ్చున్నారు జల జీవన మిషన్ పథకము ద్వారా ఇంటింటికి త్రాగునీరు ఇవ్వాలని పైపులు వేయడం వలన పాడైపోయిన రోడ్లను ఇంత కాలం అవుతున్న కనీసం మరమ్మత్తులు కూడా చేపట్టకపోవడం వలన ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు, ఆ రోడ్లను వీలైనంత తొందరగా మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు అత్యధిక జన,వాహన సంచారము కలిగిన జాతీయ రహదారిపై అనేక రకాలైన మూగజీవులు సంచరిస్తూ ఉండడం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు వాహనదారులు ప్రమాదాలకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ ఈ వ్యవహారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు కొన్ని వీధులలో నిర్విరామముగా విద్యుత్తు దీపాలు వెలుగుతున్నవి, ఆ దీపాలు అలా వెలుగుతూ ఉండడం వలన వీధి లైట్లు తొందరగా పాడైపోయి విద్యుత్తు అధిక వినియోగం వలన ప్రజల పైన పంచాయతీ పైన అధిక భారం పడే పరిస్థితులు ఉన్నందున దీనిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు సమాజసేవకుడు బి.నారాయణమూర్తి అన్నారు..

# 1900 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం



మెలియాపుట్టి. ఏప్రిల్ 18. మేజర్ న్యూస్..

మెలియాపుట్టి మండలం మర గ్రామంలో టెక్కలి ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ సీఐ ఎస్.కే. మీరా సాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ముమ్మర దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 40 లీటర్ల నాటు సారా స్వాధీనం చేయగా, సుమారు 1900 లీటర్ల బెల్లం ఊటలు ధ్వంసం చేశారు. నాటు సారా తయారు చేసిన వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేస్తామని అలాగే సారా తయారీకి బెల్లం విక్రయిస్తున్న వారిని గుర్తించి వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ హెచ్చరించారు. సారా తయారుచేసిన విక్రయించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ మీరా సాహెబ్ అన్నారు. ఈ దాడులలో ఎస్ఐ రమేష్ బాబు, టెక్కలి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో నవ్యకు ద్వితీయ బహుమతి



కోటబొమ్మాళి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్: ఆలివ్ రిడ్లి తాబేళ్ళ సంరక్షణ పై అవగాహన కై జిల్లా స్థాయిలో విద్యాశాఖ శుక్రవారం నిర్వహించిన చిత్రలేఖనం పోటీలలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని నందిగాం నవ్య ద్వితీయ బహుమతి పొందింది. బారువ బీచ్‌లో శనివారం జరగనున్న ఆలివ్ రిడ్లి తాబేళ్ళ పండుగ కార్యక్రమంలో భాగంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తదితరుల చేతుల మీదుగా నవ్య బహుమతి అందుకోనుంది. ఈ సందర్భంగా విద్యార్థిని నవ్యకు అలాగే ఆమెకు తర్ఫీదు ఇచ్చిన చిత్రలేఖనం ఉపాధ్యాయుడు జి. పాపారావుకు మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్ గోవింద, ఎల్వి ప్రతాప్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# కొత్తకోట ఆర్ సి ఎం చర్చిలో ప్రార్థనలు



రావికమతం ఏప్రిల్ 18 మేజర్ న్యూస్ : గుడ్ ఫ్రైడే సందర్భంగా కొత్తకోట ఆర్.సి.యం చర్చిలో శుక్రవారం క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. తమ ఆరాధ్య దైవం ఏసుక్రీస్తు శిలువ కాబడిన రోజు కావడంతో క్రైస్తవులు అందరూ చర్చికి చేరుకొని లోక రక్షణ కోసం సిలువ కాబడిన ఏసుక్రీస్తును తలుచుకొని ఉపవాసంతో ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా. ఏసుక్రీస్తు చూపిన మార్గాలు ప్రేమ, సహనం శాంతి, క్షమ గుణాలను అనుసరిస్తామని ప్రతిజ్ఞ చేశారు

# ఘనంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



కోటబొమ్మాళి, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:

మండలంలోని నిమ్మాడ గ్రామంలో శ్రీ ఎండల మల్లికార్జున స్వామి విగ్రహ 0 ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచి శుక్రవారం వరకు మూడు రోజులు పాటు ఈ కార్యక్రమం నిర్వహించారు. మూడు రోజులు సామూహిక కుంకుమ పూజలతో పాటు గ్రామం లోని మహిళలు ముత్రాతులను స్వామివారికి సమర్పించారు. దీనిలో భాగంగా మూడవ రోజైన శుక్రవారం శ్రీ ఎండల మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం వేద పురోహితులు సమక్షంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# టీటీడీ గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి అసత్య ప్రచారం

## మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర చేస్తున్నారు. ఎమ్మెల్యే గోవిందరావు



పాతపట్నం మేజర్ న్యూస్: ఏప్రిల్ 18:
తిరుమల తిరుపతి దేవస్థానంలో గోమరణాలపై భూమన కరుణాకరరెడ్డి చేస్తున్న అసత్య ప్రచారాలపై పాతపట్నం శాసనసభ్యులు కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు మాట్లాడిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు మాట్లాడుతూ. ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా టీటీడీ పై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు.'అదో నల్లరాయి..దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ' గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారు.అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.కోటిమంది దేవతలతో సమానంగా భావించే గోమాతలపై కూడా అసత్య ప్రచారం చేస్తూ టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేందుకు కుట్రలు చేస్తున్నారు.గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ నేడు కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం.గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయి. ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుంది.కరుణాకర రెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీ పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారు.జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిష్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా అని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశ్నించారు..

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన చిన్న శ్రీను



పద్మనాభం,ఏప్రిల్ 18,మేజర్ న్యూస్:
పద్మనాభం మండలంలోని విలాస్ఖాన్ పాలెం గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు, బాందేవపురం మాజీ ఎంపీటీసీ బాయ్ అప్పలస్వామి ఇటీవల అకాల మరణం పొందడంతో వారి కుటుంబాన్ని భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త చిన్న శ్రీను శుక్రవారం పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు.ఎంతో నిబద్ధత కలిగిన ఇలాంటి నాయకుడు ని కోల్పోవటం పార్టీ కి తీరని లోటని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపిపి కంటుబోతు రాంబాబు,విశాఖపట్నం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సుంకరి గిరి బాబు, మండల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు కోరాడ లక్ష్మణరావు,మండల వైయస్సార్ పార్టీ యూత్ అధ్యక్షులు బుగత సత్యనారాయణ,పార్టీ సీనియర్ నాయకులు బోని సన్యాసినాయుడు ,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటానికి 200 రోజులు



అక్కయ్యపాలెం ఏప్రిల్ 18 మేజర్ న్యూస్
పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ అపాలని 200వ రోజు నిరసన దీక్షలో సిఐటియు ప్రధాన కార్యదర్శి కే సత్యనారాయణగ హెచ్చరించారు.హాస్పిటల్ ప్రైవేటీకరణ పై రాష్ట్ర లో ఉన్న టిడిపి జనసేన కూటమి ప్రభుత్వం కూడా స్పందించాలి. 200 రోజులు అవుతున్నా హాస్పిటల్ ప్రైవేటుపరం పై స్పందించాలని కోరుతున్నాం హాస్పిటల్ టెండర్కు వచ్చిన వారిని అడ్డుకోవాలని, తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని, సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్హమని తెలిపారు. విశాఖపట్నం పోర్టు విశాఖ అభివృద్ధికి కీలకమని, ప్రతీ ఏటా మున్సిపాలిటీకి సగటున 65 కోట్ల రూపాయలు పన్నులు కడుతున్న పోర్టును ప్రైవేట్ వారికి ఇచ్చి ధారాదాత్తం చేయడం అభివృద్ధికి అడ్డుగా నిలుస్తుందని అన్నారు. వాయిదాలు వేయడం కాదు పూర్తిగా టెండర్లు రద్దు చేయాలి. ఈ వాయిదాలు వేయడం కూడా కార్మిక వర్గ పోరాట ఫలితమే.పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ, ప్రైవేటీకరణపై తీసుకున్న నిర్ణయం అన్యాయమని, ఈ విధానాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ కొనసాగితే, కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.జగన్, జె.సత్యనారాయణ, గణేష్, నాయుడు , రాజగోపాల్ రాఘవులు, కే ఎస్ కుమార్ నర్సింగరావు శ్రీను ఎంవి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మెలియాపుట్టి పంచాయతీ కార్యదర్శిగా కిషోర్



మెలియాపుట్టి. ఏప్రిల్ 18. మేజర్ న్యూస్....
మెలియాపుట్టి నూతన పంచాయతీ కార్యదర్శిగా కిషోర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు.పాతపట్నం మేజర్ పంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న ఆయన పదోన్నతుల పై గ్రేడ్ -3 నూతన కార్యదర్శిగా శుక్రవారం గ్రామ సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు డిజిటల్ అసిస్టెంట్ యుగంధర్,వెల్ఫేర్ అసిస్టెంట్ దిలీప్, మహిళా పోలీసు భారతి ,తదితరులు దుస్సాలువతో సత్కరించి ప్లాంటేషన్ మొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు గ్రామాల్లో స్వచ్ఛంధ్రా - స్వర్ణాంధ్ర కార్యక్రమం



**గరుగుబిల్లి, ఏప్రిల్ 18,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో పరిసరాల పరిశుభ్రత కోసం స్వచ్ఛంధ్రా – స్వర్ణాంధ్ర కార్యక్రమను శనివారం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిని జి పైడితల్లి, మండల ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ గోపి గౌరీ శంకర్రావు తెలిపారు.ఈమేరకు శనివారం ప్రభుత్వ కార్యాలయాల్లో కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొని పరిశుభ్ర వాతావరణం నెలకొనే విధంగా చర్యలు చేపట్టడం ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు తోపాటు ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యులను చేయడం జరుగుతుందన్నారు ఒకసారి విని యోగించే ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండటం కార్యాలయాల్లో ఈవేస్ట్ నివారణకు తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి వెల్లడించారు.ఈకార్యక్రమం విజయవంతంకు కృషి చేయనున్నా మని పేర్కొన్నారు.అదేవిధంగా ప్రభుత్వం రూపొందించిన యాప్ నందు స్వచ్ఛంధ్రా,స్వర్ణాంధ్ర,కార్య క్రమాల వివరాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కు



భీమిలి, ఏప్రిల్ 18: అనకాపల్లి జిల్లా కోటఊరట్ల మండలం కైలాసపట్నం గ్రామంలో జరిగిన బాణాసంచా పేలుడులో మరణించిన భీమిలి మండలం రేఖవానిపాలెంకు చెందిన మేడిసి హేమంత్ కుటుంబాన్ని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం పరామర్శించారు. ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియా చెక్కును వారికి అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని హేమంత్ కుటుంబానికి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు గాడు వెంకటప్పుడు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, వై.అనీల్ ప్రసాద్, జనసేన నాయకులు శాఖారి శ్రీనివాస్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళలుకు గాయాలు.



మెలియాపుట్టి. ఏప్రిల్ 18. మేజర్ న్యూస్....
మెలియాపుట్టి మండలంలో మారడికోట గ్రామానికి చెందిన బి.లక్ష్మీమ్మ మహిళా ద్విచక్రవాహనం పై శుక్రవారం జాడుపల్లి నుంచి మారడికోట గ్రామానికి వెళు తుండగా అచ్చాన్నాపురం సమీపంలో రోడ్డుపై మట్టి వేయటంతో వర్షానికి కరిగి వాహనం జారిపోవటంతో నడుముకు గాయాలు అయినట్లు గ్రామస్తులు తెలియజేశారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 వాహనం పై టెక్కలి జిల్లా అసుపత్రికి తరలించినట్లు తెలిపారు.అయితే రోడ్డు పై మట్టి వేయటంతో తరుచు ప్రమాదాలు జరుగుతున్నా అధికార్లు పట్టించుకోవటం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

# పారిశ్రామిక భద్రతపై సమీక్ష సమావేశం

## ప్రమాదాల నివారణకు కృషి: జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్





పరవాడ, ఏప్రిల్ 18: అనకాపల్లి జిల్లా పారిశ్రామిక ప్రాంతాల్లో, ముఖ్యంగా పరవాడ, అచ్యుతాపురం మరియు రాంబిల్లిలో గల ఫార్మా కంపెనీల్లో జరిగే ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలపై ఈరోజు సమీక్ష సమావేశం పరవాడ ఎకోనో హొటల్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశంలో జిల్లాలోని 164 ఫార్మా మరియు ఇతర పరిశ్రమలకు చెందిన చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, డైరెక్టర్లు, ప్లాంట్ నిర్వహణ అధికారులు, భద్రత అధికారులు, హెచ్.ఆర్.మేనేజర్లు తదితరులు పాల్గొన్నారుఅనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్ గారి నేతృత్వంలో జరిగిన సమావేశానికి జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయ క్రిష్ణన్, ఐ.ఏ.ఎస్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల ప్రతినిధులు, భద్రతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారకలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ , "గత ఘటనల నుండి పాఠాలు నేర్చుకొని భవిష్యత్‌లో ప్రమాదాలు జరుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కార్మికుల్లో అవగాహన పెంచేందుకు తగిన శిక్షణ ఇవ్వాలి. అత్యవసర పరిస్థితుల్లో సమర్థవంతంగా స్పందించే వ్యవస్థలను అభివృద్ధి చేయాలి" అని సూచించారుజిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ, "పరిశ్రమలు జిల్లాకు అభివృద్ధి, యువతకు ఉపాధి కల్పిస్తున్నాయి. భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రతి పరిశ్రమ యొక్క బాధ్యత. ప్రమాదాల సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించవచ్చు. సంబంధిత శాఖల మధ్య సమన్వయం ఎంతో కీలకం" అని పేర్కొన్నారు.పరవాడ డిఎస్పీ శ్రీ విష్ణు స్వరూప్ గారు మాట్లాడుతూ, ఇటీవల జరిగిన కొన్ని పారిశ్రామిక ప్రమాదాలను విశ్లేషించి వాటి కారణాలను వివరించి భవిష్యత్తులో జరగకుండా ఉండడానికి తగు చర్యలు సూచించారుఈ సమావేశంలో జాయింట్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీ జె.శివశంకర్ రెడ్డి, బాయిలర్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వీరభద్రరావు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈ.ఈ. శ్రీ పి.వి.ముకుందరావు, జిల్లా ఫైర్ ఆఫీసర్ శ్రీ ఆర్.వి.రమణ, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీ వి.అభిప్రియ, లేబర్ డిపార్ట్‌మెంట్ ఇంచార్జ్ అధికారి శ్రీ కె.వసంతరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ శ్రీ వి.విష్ణు స్వరూప్, పరవాడ ఇన్స్పెక్టర్ ఆర్. మల్లికార్జున రావు, అచ్యుతాపురం ఇన్స్పెక్టర్ ఎన్.గణేష్, రాంబిల్లి ఇన్స్పెక్టర్ సి.హెచ్. నరసింహారావు, ఎస్సైలు కృష్ణారావు రామారావు మరియు మహాలక్ష్మిపారిశ్రామిక భద్రతా అధికారులు, స్థానిక పోలీసులు, మరియు పరిశ్రమల సేఫ్టీ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు

# 21 న వైద్య ఆరోగ్య రంగాలపై సదస్సు

అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 21 న 'వైద్య ఆరోగ్య రంగాలు, ప్రభుత్వ కాలేజీల ప్రైవేటీకరణ ప్రభావాలు'అను అంశంపై సదస్సు నిర్వహిస్తున్నట్లు, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్స్ ఇంచార్జి జి.ఎస్ రాజేశ్వరరావు తెలిపారు. శు క్రవారం అల్లూరి విజ్ఞినాని కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జి.ఎస్ రాజేశ్వరరావు,పూర్వ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి. రామారావు,ఆంధ్ర మెడికల్ కాలేజి పూర్వ గైనిక్ విభాగాధిపతి డాక్టర్ వై.ఎల్.నర్సింగరావు, యువజన విభాగం కార్యదర్శి కె.సంతోష్ కుమార్,డాక్టర్ అన్వేష్ పాల్గొని సెమినార్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ, దివంగతులైన ప్రజా వైద్యులు,జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులైన డాక్టర్ కె.హరి ప్రసాద్ స్మృత్యర్థం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు,ఇందులో విశ్రాంత ఐఎఎస్ అధికారి,ఎపి పూర్వ హెల్త్ సెక్రటరీ డాక్టర్ పి.వి.రమేష్, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ సత్యవరప్రసాద్ పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. దీనికి ప్రజారోగ్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.వి రమణయ్య అధ్యక్షత వహిస్తారని తెలిపారు. పూర్వ జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.రామారావు. గారు మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా వుంటే సమాజం



ఆరోగ్యంగా ఉంటుందని,కావున ప్రభుత్వమే వైద్య ఆరోగ్య రంగాన్ని నిర్వహించాలని, కానీ దీనికి భిన్నంగా ప్రభుత్వాలు చర్యలు చేపడుతున్నాయని, రాష్ట్రంలో నిర్మాణంలో వున్న 10 ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పిపిపి పద్ధతిలో నిర్వహిస్తామని చెప్పడం అంటే ఇది అంతిమంగా ప్రైవేటీకరణకు దారితీసి వైద్య విద్య ఖరీదు అయి ఎక్కువ మంది విద్యార్థులకు అందని ద్రాక్ష అవుతుందని,మెడికల్ సీట్లను కొనుక్కుని డాక్టర్లు అయినవారు సామాజిక బాధ్యతకు తిలోదకాలిస్తారని,వైద్యం ఖరీదు అయి ప్రజలకు అందుబాటులో ఉండదన్నారు.

## అక్రమంగా మైనింగ్ చేస్తే సహించేది లేదు- పద్మనాభం సిఐ



పద్మనాభం, ఏప్రిల్ 18, మేజర్ న్యూస్:

పద్మనాభం మండలంలోని అయినాడ గ్రామంలో చెరువు వద్ద నుంచి అక్రమంగా గ్రావెల్ తరలిస్తున్న జెసిబి ,లారీ ,రెండు ట్రాక్టర్లను పద్మనాభం సిఐ శుక్రవారం సీజ్ చేశారు . వివిధ గ్రామాలలో అక్రమ మైనింగ్ తరలింపు దారులపై పద్మనాభం సిఐ సిహెచ్ శ్రీధర్ కొరడా ఝులిపిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాలలోఎటువంటి అనుమతులు తీసుకోకుండా అడ్డు ,అదుపు లేకుండా,రాత్రి పగలు సమయపాలన లేకుండా అక్రమంగా గ్రావెల్,మట్టి యదేచ్ఛగా తరలిస్తుండడం పై ఎటువంటి సమాచారం అందిన సీఐ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వాహనాలను సీజ్ చేసారు.శుక్రవారం సెలువుదినం కావటంతో తదుపరి చర్యలు నిమిత్తం శనివారం మండల తాసిల్దార్ కి అప్పగించనున్నట్లు తెలిపారు.

## టీడీపీ కార్యాలయానికి వినతులతో పోటెత్తిన అర్జీదారులు

విజయనగరం:తన భర్త చనిపోయాక తన అత్తమామలు, మరదలు తాము కెనడాకు వెళ్తున్నామని.. వచ్చాక ఆస్తి ఇస్తామని చెప్పి తనను ఒట్టి చేతులతో పుట్టింటికి పంపి తనకు ఆస్తిని ఇవ్వకుండా వారు మోసం చేశారని.. గుంటూరు జిల్లా చేబ్రోలుకు చెందిన ముద్రబోయిన వెంకటేశ్వరమ్మ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో అధికార్లతో ఫోన్లలో మాట్లాడి సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.చిత్తూరు జిల్లా వెదురు కుప్పం మండలం కోనంగిపల్లి గ్రామానికి చెందిన పేసం మధు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ..' ప్రభుత్వ పోరంబోకు భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా.. పక్కనే తన తల్లిగారి పేరుమీద ఉన్న పట్టా భూమిని కూడా కబ్జా చేసేందకు యత్నిస్తున్నాడని.. అతనిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# శ్రీ ఎర్ర కొండమ్మ జాతర పోస్టర్ ఆవిష్కరణ

## ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్



కొయ్యూరు ఏప్రిల్ 18 మేజర్ న్యూస్:

అల్లూరి జిల్లా కొయ్యూరు మండలం శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాల మధ్య వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీశ్రీ శ్రీఎర్ర గొండమ్మ జాతర మహోత్సవాలు పోస్టర్ను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ గొడ్డేటి మహేష్ మాట్లాడుతూ ఈనెల 20 నుండి 23 వరకు నాలుగు రోజులు పాటు ఎర్ర కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాలుగు రోజులపాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం సర్పంచ్ కిముడు సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి, ఉప సర్పంచ్ సంపరి త్రిమూర్తులు, నడింపాలెం సూపర్ సర్పంచ్ పనసల రాము,నడింపాలెం పిసా కమిటీ అధ్యక్షులు మాతే రాధాకృష్ణ, జనసేన పార్టీ నాయకులు జుర్రా ప్రకాష్, సుమర్ల వెంకటరమణ తదితరులు ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.